ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -173 | పేజీలు - 8 | వెల - 03/- | మంగళవారం 30 సెప్టెంబర్ 2025

## కనకదుర్గమ్మకు సీఎం చంద్రబాబు
# పట్టువస్త్రాలు

**విజయవాడ దుర్గమ్మను సతీసమేతంగా దర్శించుకున్న సీఎం చంద్రబాబు**

**సీఎంకు స్వాగతం పలికిన మంత్రులు ఆనం, కొల్లు రవీంద్ర**

**పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు**

**ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు**



విజయవాడ **సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంప్రదాయ వస్త్రధారణలో, సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం నేరుగా అమ్మవారి గర్భగుడికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలతో

మిగతా 2లో.

## వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళదాం : సీఎం చంద్రబాబు

# జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికీ...



**ఇంటింటికీ జీఎస్టీ 2.0 ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ కార్యాచరణ**

**అక్టోబర్ 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కార్యక్రమాలతో ప్రచారం**

**'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో అవగాహన సదస్సులు**

**కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

**రంగాల వారీగా వినూత్న రీతిలో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు**

విజయవాడ **సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజల్లోకి వెళ్లి, వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.
దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు.

మిగతా 2లో.

# జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం

**వైఎస్ కుటుంబం హిందూవ్యతిరేక వైఖరి**

**టిటిడిపై షర్మిల వ్యాఖ్యలు దారుణం మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ మాధవ్**

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏబీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. తిరుమల తిరుపతి నిధులతో గుళ్ల నిర్మాణం చేస్తే మీకేంటి ఇబ్బందని ఆయన ప్రశ్నించారు



మిగతా 2లో.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో
# ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్

- 71 రోజుల తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదల
- రూ. 3,200 కోట్ల కుంభకోణంలో ఏ-4 నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డి
- విజయవాడ ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆదేశాలతో ఊరట
- మిథున్ రెడ్డితో పాటు మరో ముగ్గురు వైసీపీ నేతలకూ బెయిల్

రాజమండ్రి **సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో రాజంపేట ఎంపీ, వైసీపీ నేత మిథున్ రెడ్డికి ఊరట లభించింది. సుమారు 71 రోజుల పాటు జైలులో ఉన్న ఆయన సోమవారం రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక కోర్టు నేడు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మిథున్ రెడ్డి విడుదల నేపథ్యంలో జైలు వెలుపల సందడి నెలకొంది. ఆయన తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మిగతా 2లో.

# "లోకేశ్ అన్నా.... ఇది నీకోసమే"

**తిలక్ వర్మ గిఫ్ట్...**

ముగ్ధుడైన నారా లోకేశ్
నారా లోకేశ్ కు తన క్యాప్ ను కానుకగా ఇచ్చిన తెలుగు క్రికెటర్
తమ్ముడూ నీ చేతుల మీదుగా అందుకునేందుకు ఎదురుచూస్తుంటానన్న లోకేశ్



2లో.

# ఫిల్మ్ ఇండిస్ట్రీకి ట్రంప్ షాక్

**సినిమాలపై 100శాతం సుంకాలు**

**భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం**

**మోడీ జోక్యం చేసుకోవాలంటున్న సినీ పరిశ్రమ**



2లో.

## బాకీ కార్డుతో రేవంత్
# భరతం పడతాం

**కాంగ్రెస్ అభయ హస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం : కేటీఆర్**



2లో.

# స్థానిక నగారా

## రెండు విడతల్లో నిర్వహణ

- మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- ఆ తర్వాత మూడు విడతల్లో సర్పంచి ఎన్నికలు
- అక్టోబర్ 9 నుంచి తొలివిడత నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ ఎనిమిదో తేదీతో ముగియనున్న ఎన్నికల ప్రక్రియ
- తెలంగాణలో రూరల్ ఓటర్ల సంఖ్య 1,67,03,168
- రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్





హైదరాబాద్ **సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. తొలుత రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని ప్రకటించారు. ఆ తర్వాత వెంటనే మూడు దశల్లో సర్పంచి ఎన్నికలు నిర్వహి స్తామని వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో.



2లో.

## దేశంలోనే అతిపెద్ద పైరసీ
# ముఠా గుట్టు రట్టు!

**పైరసీ ముఠాను పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు**

**తెలుగు చిత్ర పరిశ్రమకు సుమారు రూ. 3,700 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా**

**దుబాయ్, నెదర్లాండ్స్, మయన్మార్ కేంద్రంగా జరుగుతున్న పైరసీ కార్యకలాపాలు**

**పాప్‌కార్న్ డబ్బాలు, జేబుల్లో కెమెరాలు పెట్టి రికార్డింగ్**

**శాటిలైట్ కంటెంట్‌ను సైతం హ్యాక్ చేస్తున్న ముఠా**

**సహా ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

# జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికీ...

(మొదటి పేజీ తరువాయి)

అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరిట కార్యక్రమాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**విద్యార్థుల్లోనూ అవగాహన పెంచేలా కార్యక్రమాలు**

జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఇ-కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిచేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

**జిల్లా స్థాయిలో దీపావళి సంబరాలు**

జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

వచ్చే 19వ తేదీ వరకు రేడియో, టీవీ, మీడియా, సోషల్ మీడియా, పత్రికా, సినిమా థియేటర్లు వంటి ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా జీఎస్టీ 2.0 ఫలాలు తెలిసేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం

.(మొదటి పేజీ తరువాయి)

నిధులు ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం టీటీడీలో 434 గదులు కూల్చి రూ. 600 వందల కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. దేవాలయాలను కించ పర్చడంలో దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి ఇదే వైఖరి వ్యవహరిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. జగన్ పరిపాలన జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు.అదేవిధంగా ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ వెల్లడించారు. ఏపీలో కూటమి నేతృత్వంలో మంచి పాలన జరుగుతుందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశంగా అమరావతి ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని పోర్టుల నిర్మాణాలు జరుగు తున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులను, కాంట్రాక్టులను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు.

# మోగిన స్థానిక నగారా

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. సోమవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి తొలి విడత ఎన్నికల ప్రక్రియ అక్టోబర్ తొమ్మిదో తేదీన ప్రారంభమై నవంబర్ 11వ తేదీన ముగుస్తుందనీ, రెండో విడత ఎన్నికల ప్రక్రియ 13.10.25న ప్రారంభమై 11.11.25న పూర్తవు తుందని వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. తొలివిడత ఎన్నికల ప్రక్రియ 17.10.25న ప్రారంభమై 31.10.25న పూర్తవుతుందనీ, రెండో విడత ఎన్నికల ప్రక్రియ 21.10.25న మొదలై 04.11.25న పూర్తవుతుందనీ, మూడో విడత ప్రక్రియ 25.10.25న ప్రారంభమై 08.11.25న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు. జీపీ ఎన్నికలకు 15,522 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి 15,302 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒక్కో దశ ఎన్నికల ప్రక్రియ 15 రోజుల్లో ముగిస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన, తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లాల ఎన్నికల అధికారులు రిజర్వేషన్లకు సంబంధించిన డేటా తమకు అందజేశారని తెలిపారు. దానికి సంబంధించిన గెజిట్‌లు కూడా విడుదల చేశారని చెప్పారు. ఈసీఐ నుంచి ఎలక్ట్రోరల్ జాబితాను తెప్పించుకుని పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను ఈ నెల పదో తేదీ నాటికి ఫైనల్ చేశామని తెలిపారు. జులై 15 వరకు సవరించిన ఓటర్ల జాబితా డేటా ఆధారంగా మండలాల వారీగా ఎంపీడీఓలు, డీపీఓల ద్వారా ముసా యిదా డ్రాఫ్టులు విడుదల చేశారని తెలిపారు. వర్షాల సమయంలోనూ ఓటర్ల జాబితా రూపొందిం చేందుకు ఎన్నికల అధికారులు కష్టపడ్డారని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్లు, పోటీచేసే అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సహకరించాలనీ, ఎన్నికల సమాచారాన్ని ఎప్పటిక ప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

**బ్యాలెట్ పద్ధతిలోనే**

బ్యాలెట్ పద్ధతిలోనే స్థానిక ఎన్నిలను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించనున్నది. ఒకేసారి ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచి ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో అవసరాల రీత్యా బ్యాలెట్ బాక్సులను గుజరాత్, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా తెప్పిస్తున్నది.

తొలి విడతలో 1998 పంచాయతీలకు, రెండో విడతలో 5414 పంచాయతీలకు, మూడో విడతలో 5321 పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచి, వార్డు మెంబర్ల నామినేషన్ల స్వీకరణకు ప్రతి విడతలోనూ రెండు రోజుల సమయాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం కేటాయించింది. ఆ రెండు రోజుల పాటు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను అధికారులు స్వీకరిస్తారు. నామినేషన్లు తిరస్కరణకు గురి అయితే అప్పీల్ చేయడానికి ఒకరోజు, పరిష్కరించడానికి ఒకరోజు సమయాన్ని ఎన్నికల సంఘం వెచ్చించనున్నది. ప్రతి విడతలోనూ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుంది. తదనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. అదే రోజు ఫలితాన్ని డిక్లేర్ చేస్తారు. ఒకవేళ అనివార్య పరిస్థితుల్లో ఫలితం తేలకుంటే మరుసటిరోజు ప్రకటిస్తారు.

# ఫిల్మ్ ఇండిస్ట్రీకి ట్రంప్ షాక్

**సినిమాలపై 100శాతం సుంకాలు**

**భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం**

**మోడీ జోక్యం చేసుకోవాలంటున్న సినీ పరిశ్రమ**

వాషింగ్టన్: **సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు, ఫార్మాపై 100 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. దాంతో భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం పడనున్నది. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై సుంకాలు అమలు చేయనున్నట్టు హెచ్చరించారు. వందశాతం సుంకాలను విధించనున్నట్టు ప్రకటించారు. విదేశీ సినిమాలపై వందశాతం సుంకాలు అమలుకానున్నాయి. 'మా సినిమా నిర్మాణ వ్యాపారాన్ని అమెరికా నుంచి.. ఓ శిశువు నుంచి మిఠాయిని తొలగించినట్టుగా ఇతరదేశాలు దొంగిలించాయని ఆయన ఆరోపించారు. బలహీనమైన, అసమర్థ గవర్నర్‌తో ఉన్న కాలిఫోర్నియా ముఖ్యంగా తీవ్రంగా దెబ్బతింది అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఈ దీర్ఘకాల, ఎప్పటికీ అంతం కాని సమస్యను పరిష్కరించడానికి తాను



అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100శాతం సుంకం విధించనున్నట్టు పేర్కొన్నారు. విదేశీ సినిమాలతో అమెరికన్ సినిమా పరిశ్రమకు 'జాతీయ ముప్పు'గా ట్రంప్ భావిస్తూ ట్రంప్ ఇలాంటి ప్రకటన చేశారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

కూడా జైలు వద్దకు వచ్చి కుమారుడికి స్వాగతం పలికారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 3,200 కోట్లకు పైగా మద్యం కుంభకోణం జరిగిందని ఏసీబీ అధికారులు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో మిథున్ రెడ్డిని ఏ-4 నిందితుడిగా పేర్కొంటూ జూలై 20న అరెస్ట్ చేశారు. షెల్ కంపెనీల ద్వారా భారీ మొత్తంలో ముడుపులు సేకరించి, వాటిని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు చేరవేశారని ఛార్జ్‌షీట్‌లో అభియోగాలు మోపారు.అరెస్ట్ అయినప్పటి నుంచి బెయిల్ కోసం మిథున్ రెడ్డి పలుమార్లు ప్రయత్నించారు. మొదట హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అయితే, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు సెప్టెంబర్ 6న ఏసీబీ కోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. ఓటు వేసిన అనంతరం ఆయన తిరిగి జైలుకు వెళ్లారు. ఇటీవల సెప్టెంబర్ 19న సిట్ అధికారులు ఆయనను విజయవాడ కార్యాలయంలో విచారించారు.

ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కె. ధనుంజయ్ రెడ్డి, పి. కృష్ణమోహన్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజి గోవిందప్పకు కూడా ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడం గమనార్హం. ఈ స్కామ్‌పై ఏసీబీతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దర్యాప్తు చేస్తోంది.

# కనకదుర్గమ్మకు సీఎం చంద్రబాబుపట్టువస్త్రాలు





(మొదటి పేజీ తరువాయి)

పాటు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులను కూడా ఆయన అమ్మవారికి అర్పించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులకు శాస్త్రోక్తంగా వేదాశీర్వచనం పలికారు. దర్శనానంతరం వారికి తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో ఇంద్రకీలాద్రిపై కోలాహలం నెలకొంది.

# "లోకేశ్ అన్నా...ఇది నీకోసమే"

**తిలక్ వర్మ గిఫ్ట్... ముగ్ధుడైన నారా లోకేశ్**

దుబాయ్ లో గతరాత్రి జరిగిన ఆసియా కప్-2025 ఫైనల్లో టీమిండియా అద్భుత విజయం సాధించడం తెలిసిందే. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ను ఓడించి 9వ సారి కప్ కైవసం చేసుకోవడంలో తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ ప్రధాన పాత్ర పోషించాడు. టాప్-3 బ్యాటర్లు పెవిలియన్ చేరిన క్రమంలో ఎంతో నిబ్బరంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. వర్మ 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.

కాగా, మ్యాచ్ అనంతరం ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. తన క్యాప్ ను తిలక్ వర్మ ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కు కానుకగా ఇచ్చాడు. లోకేశ్ అన్నా ఇది నీకోసమే... ప్రేమతో ఇస్తున్నాను అంటూ ఆ క్యాప్ పై రాసి సైన్ చేశాడు. ఈ మేరకు వీడియో పంపించాడు. దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందించాడు. తిలక్ వర్మ అభిమానం తనను ముగ్ధుడ్ని చేసిందని పేర్కొన్నాడు. "తమ్ముడూ... నీ ప్రేమ పట్ల ఎంతో సంతోషిస్తున్నాను... నువ్వు భారత్ తిరిగిరాగానే ఆ క్యాప్ ను నీ చేతుల మీదుగా అందుకునేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తుంటాను... నువ్వు ఛాంపియన్" అంటూ ట్వీట్ చేశారు.

# దేశంలోనే అతిపెద్ద పైరసీ ముఠా గుట్టు రట్టు!

**పైరసీ ముఠాను పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు**

హైదరాబాద్ **సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**

తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు దేశవ్యాప్తంగా సినీ రంగాన్ని దశాబ్దాలుగా పట్టి పీడిస్తున్న పైరసీ భూతంపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతిపెద్దదిగా భావిస్తున్న అంతర్జాతీయ పైరసీ ముఠా గుట్టును రట్టు చేసి, ఆరుగురు కీలక సభ్యులను అరెస్టు చేశారు. ఈ ముఠా కార్యకలాపాల వల్ల కేవలం తెలుగు ఇండస్ట్రీకే సుమారు రూ. 3,700 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు.ఈ ముఠా అత్యంత పకడ్బందీగా, ఆధునిక టెక్నాలజీని వాడుతూ పైరసీకి పాల్పడినట్లు విచారణలో తేలింది. థియేటర్లలోకి వెళ్లే ఏజెంట్లు పాప్‌కార్న్ డబ్బాలు, చొక్కా జేబులు, కూల్ డ్రింక్ టిన్లలో హై-ఎండ్ కెమెరాలు పెట్టి సినిమాలను చిత్రీకరించేవారు. రికార్డింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ స్క్రీన్ లైట్ కూడా ఆఫ్ అయ్యేలా ప్రత్యేక యాప్‌లను ఉపయోగించడంతో ఎవరికీ అనుమానం వచ్చేది కాదని పోలీసులు తెలిపారు. కొన్నిసార్లు థియేటర్లకు శాటిలైట్ ద్వారా పంపే కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను కూడా హ్యాక్ చేసి నేరుగా ఒరిజినల్ ప్రింట్లను దొంగిలించినట్లు సీపీ వివరించారు.ఇటీవల 'చసింగిల్' అనే సినిమా పైరసీకి గురైనట్లు అందిన ఫిర్యాదుతో ఈ కేసు దర్యాప్తు మొదలైంది. ఈ క్రమంలో జులై 3న వనస్థలిపురానికి చెందిన జానా కిరణ్ కుమార్ అనే ప్రధాన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా ఈ ముఠా వెనుక ఉన్న అంతర్జాతీయ నెట్‌వర్క్ బయటపడింది. ముఠాలోని కీలక సభ్యులు దుబాయ్, నెదర్లాండ్స్, మయన్మార్ వంటి దేశాల నుంచి తమ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు, పోలీసులకు చిక్కకుండా నెదర్లాండ్స్‌కు చెందిన ఐపీ అడ్రస్‌లను వాడుతున్నట్లు గుర్తించారు. ఏజెంట్లకు చెల్లింపులను క్రిప్టో కరెన్సీ రూపంలో జరిపేవారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, "టెలిగ్రామ్ ఛానెల్స్, టొరెంట్స్ ద్వారానే కాకుండా కొత్తగా 'ఎంవో' అనే పద్ధతిలోనూ పైరసీ చేస్తున్నారు. థియేటర్లలో కెమెరాలతో రికార్డ్ చేయడమే కాక, శాటిలైట్ సిగ్నల్ ను కూడా హ్యాక్ చేసి పైరసీకి పాల్పడుతుండటం ఆందోళన కలిగించే విషయం. దీనివల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారు" అని అన్నారు. ఈ ముఠా ఇప్పటివరకు తెలుగు, తమిళం, హిందీతో కలిపి సుమారు 40 చిత్రాలను పైరసీ చేసినట్లు ఆయన తెలిపారు.

# బాకీ కార్డుతో రేవంత్ భరతం పడతాం

**కాంగ్రెస్ అభయ హస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం : కేటీఆర్**

హైదరాబాద్ **సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు తమ పార్టీ ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమంతో రేవంత్ సర్కార్ భరతం పట్టబోతున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్సేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి%ౌ% సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ%ౌ%ఎన్నికల సమయంలో తామిచ్చిన హామీల గురించి ప్రజలు మరిచిపోయారనే భావనలో కాంగ్రెస్ నాయకులున్నారని విమర్శించారు. కానీ ప్రజలకు అన్ని విషయాలూ గుర్తున్నాయని చెప్పారు. 'కాంగ్రెస్ అభయహస్తం' అంటూ అధికార పార్టీ నేతలు ఆర్భాటపు ప్రకటనలు గుప్పిస్తున్నారనీ, వాస్తవానికి అదే ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం కాబోతోందని ఎద్దేవా చేశారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగమవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొడుతున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు.

## భవానీ మాత శరన్నవరాత్రులను పురస్కరించుకొని పిల్లుట్ల గ్రామంలో కళ్యాణం మరియు అన్నదాన కార్యక్రమం




**సెప్టెంబర్29( రిపబ్లిక్ న్యూస్) మెదక్** పిల్లుట్ల గ్రామంలో దేవి శరన్నవరాత్రి లో భాగంగా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాభవాని మాత వద్ద ఈరోజు కళ్యాణం కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ గారు ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్ గారు, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ గారు, మండల అధ్యక్షులు పెద్దపులి రవి గారు,ప్రధాన కార్యదర్శిలు సంఘసాని రాజు గారు రామ్ రెడ్డి గారు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ గారు, భవాని ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గారు, పిల్లుట్ల ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లి శివకుమార్ గారు, పిల్లుట్ల గ్రామ బీజేపీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ గారు, భవాని కమిటీ సభ్యులు నరేందర్ గారు, పోచ గౌడ్ గారు, పిల్లి రవి కళ్యాణ్ గారు, తలారి అశోక్ గారు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది..

## అక్కాన్నపల్లి గ్రామంలో నవరాత్రి పూజలనుపురస్కరించుకొని అమ్మవారి దర్శనం చేసుకున్న తెలంగాణ రాష్ట్రం జడ్పీటిసి ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఖాదిరాబాద్ రమేష్



**సెప్టెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్ ) ఆందోల్**
అందోల్ మండలం అక్కాన్నపల్లి గ్రామంలో శరన్నవరాత్రులను పురస్కరించుకొని జై దుర్గా భవాని మాత పూజకు ముఖ్య అతిథిగా అదే గ్రామానికి చెందిన మాజీ తెలంగాణ రాష్ట్ర జడ్పీటిసి ఫోరం%శ్రీ% రాష్ట్ర అధ్యక్షులు బి ఆర్ఎస్ నాయకులు ఖాదిరాబాద్ రమేష్ పాల్గొన్నందుకు అదే గ్రామానికి చెందిన మహంకాళి యూత్ అసోసియేషన్ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆపద వస్తే నేనున్నానంటూ ముందుకు వచ్చే వ్యక్తి రాత్రి పగలు తేడా లేకుండా సమస్యల పైన స్పందించే నాయకుడు ఎలాంటి అహంకార ఆర్భాటాలకు పోకుండా సాదా సీదా నాయకుడిగా మా అందరి మధ్యలో ఉంటూ మా గ్రామం నుంచి తెలంగాణ రాష్ట్రానికి జడ్పిటిసి ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా అయినందుకు మా గ్రామానికి ఒక గర్వకారణం అదే కాకుండా మీరు ఇంకా ఎన్నో పదవులు అనుభవించాలి గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాలు దగ్గరికి వచ్చినప్పటికీ కూడా కొద్ది సమయంలోనే నిరాశ చెందకుండా పార్టీ కోసం పని చేస్తూ రాబోయే ఎన్నికల్లో ఎలాంటి పదవి కైనా మీరు అర్హులు అనియువసేన సభ్యులు తెలపడం జరిగింది

## స్థానిక ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**సెప్టెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్) మెదక్** మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు అయిన ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ ,కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలైన ఎంపీటీసీ ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిందని, నేటి నుంచి జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో సరైన వసతులు కల్పించాలన్నారు. అధికారులను మహాత్మ జ్యోతిబా పాఠశాలలో ఉన్న గదులు, సెక్యూరిటీ, మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై తోట శ్రీనివాస్ లలిత, పొన్నం భూమనందం,సత్తమ్మ గార్ల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మల్లాపూర్ సెప్టెంబరు 30 (రిపబ్లిక్ న్యూస్)**
రేగుంట గ్రామంలో అంబేద్కర్ యూత్ వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఏడవ రోజు సోమవారం శ్రీ సరస్వతి దేవి అవతారంలో ధర్శనమిచ్చిన శ్రీ దుర్గా మాత దేవిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద దాతలు తోట శ్రీనివాస్- లలిత, మరియు పొన్నం భూమనందం-సత్తమ్మ గార్ల ఆధ్వర్యంలో భక్తులకు గ్రామ ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భవాని భక్తులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో మల్లాపూర్ లో స్వచ్ఛత హి సేవ



**మల్లాపూర్ సెప్టెంబరు 30 (రిపబ్లిక్ న్యూస్)**
స్వచ్ఛత హి సేవ 2025 ప్రచారంలో భాగంగా కేడీసీసీ బ్యాంక్ మల్లాపూర్ లోని పాత బస్టాండు వీధుల్లో శుభ్రత కార్యకలాపాలను నిర్వహించింది. ఇది పరిశుభ్రమైన సమాజ సృష్టికి కేడీసీసీ బ్యాంకు చేపట్టిన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇట్టి కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మేనేజర్ మరియు సిబ్బంది , పారిశుధ్య కార్మికులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్థలాల్లో పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ బి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రతను జీవన విధానంగా అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా గ్రామపంచాయతీ చెత్త వాహనాల్లో వేసేలా ప్రజలు బాధ్యత వహించాలని కోరారు. పారిశుద్ధ కార్మికులకు సహకరించడం ద్వారా మాత్రమే పరిసరాలను మరింత శుభ్రంగా ఉంచగలమన్నారు. పరిశుభ్రతను ఒకరోజు కార్యక్రమంల కాకుండా నిరంతరంగా పాటిస్తూ పరిసరాలను మార్చాలని ఆయన కోరారు.

## జగిత్యాల జిల్లా డ్రైవర్స్ వెల్ఫేర్ యూనియన్ కమిటీ నియామకం




**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం జిల్లా కేంద్రంలోని స్థానిక వివేకానంద మినీ స్టేడియంలో ఆదివారం జిల్లాకు చెందిన పలు మండలాల డ్రైవర్లు సమావేశమయ్యారు, ఈ సందర్భంగా జిల్లా డ్రైవర్ వెల్ఫేర్ యూనియన్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, ఎండి అజీ భాయ్, ఉపాధ్యక్షుడు సామల ప్రసాద్, కార్యదర్శిగా ఆరుముల్ల శ్రీనివాస్, కోశాధికారిగా గోవర్ధన శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులుగా గుగులోతు శివలాల్ నాయక్, ఉపాధ్యక్షులుగా మొగిలి కొమురయ్య, వన్నెల దాస్ వెంకటరమణ, కార్యదర్శిగా రంగు సంపత్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్గా యామ గణేష్, ప్రచార కార్యదర్శిగా బెజ్జారపు అనిల్, సహాయ కార్యదర్శిగా మెరుగు నరసింహులు, లీగల్ అడ్వైజర్ గా సర్వగంగాధర్, నేమిళ్ల శ్రీధర్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, నూతన కమిటీకి పలువురు సీనియర్ డ్రైవర్లు మరియు సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ సచివాలయంలో విభాగాధికారిగా రాయికల్ యువకుడు ఎంపికపట్ల రాయికల్ ప్రజలా హర్షం



**రాయికల్ పట్టణం,సెప్టెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం తెలంగాణ రాష్ట్ర ప్రజా సేవ కమిషన్ ఆదివారం ప్రకటించిన ఫలితాలలో రాయికల్ గ్రామానికి చెందిన ఆర్మూరి శివకుమార్ ప్రతిష్టాత్మక విజయం సాధించారు, రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నడిచే అత్యంత కీలకమైన సాధారణ పరిపాలన విభాగంలో ఆయన విభాగఅధికారి గా ఎంపిక అయ్యారు, రాయికల్ గ్రామానికి గౌరవం తెచ్చిన ఈ విజయంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు ఈ విజయానికి ఆయన కృషి, పట్టుదల, మరియు కుటుంబం అందించిన ప్రోత్సాహమే ప్రధాన కారణమని స్థానికులు అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా శివకుమార్ రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్దండి భూమా రెడ్డి సింగల్విండో మాజీ అధ్యక్షులూ గన్నవరం ప్రభాకర్ పడిగల రవీందర్ రెడ్డి మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషేర్ గట్టు లక్ష్మి నరసయ్య అభినందనలు తెలిపారు

## బోనాలు ఎత్తిన నవదుర్గ సేవా కామిటి ఆధ్వర్యంలో చెర్ల కొండాపూర్లో అన్నసంతర్పణ




**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ లో నవదుర్గ సేవ కామిటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బోనాలూ ఎత్తిన మహిళలు గ్రామంలో ప్రధాన వీధుల గుండా తిరుగుతూ భీష్మ పితామహు విగ్రహం దగ్గర నుండి హనుమాన్ దేవాలయం దగ్గర నుండి ప్రభుత్వ పాఠశాల వరకు పిల్లలు నృత్యాలు చేస్తూ సాంస్కృతి కార్యక్రమాలతో డీజే పాటలతో సంతోషకరంగా బోనాల సందడి జరిగింది మహిళలు పెద్ద ఎత్తున హాజరైనారు గ్రామంలో పెద్ద ఎత్తున అన్నసంతర్పణ జరిగింది దాదాపు1500 మంది వరకు సంతర్పనకు హాజరైనారు గ్రామంలో ఎపండుగ అయినా ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటామని దుర్గాదేవి మండపం లో సరస్వతిదేవి రూపంలో దర్శనమిచ్చారు ఈ అన్నసంతార్పణకు గ్రామస్తులంతా కలిసి విజయవంతం చేశారని కమిటీ అధ్యక్షులు బుడికె సంతోష్ తెలిపారు ఈ కార్యక్రమాన్ని నవదుర్గ సేవా కమిటీ అధ్యక్షులు బుడికే సంతోష్ ఉపాధ్యక్షులు పల్లికొండ శివకుమార్ క్యాషియర్ ఈర్రోజు ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఇ%శీ%దూరి రాకేష్ సలహాదారులు శెట్టిపల్లి చంద్రం దేవుని రవి సభ్యులు పాల్గొని విజయవంతము చేసారు


## రాయికల్ లో నీటి కోసం ఎదురుచూపులు.



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 4వ వార్డులో స్థానిక పోచమ్మ కల్లు మండువా సందిలో నీటి కుళాయిలు రాక నెల రోజులు గడుస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. మున్సిపల్ సిబ్బందికి పదే పదే ఫోన్ చేసినా రోజు ఒక కారణం చెబుతూ కాలం గడుపుతున్నారని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. నీరు సరఫరా చేయకుండా బిల్లులు అడగటం ఏంటని వార్డు సభ్యులు మండిపడుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## మండల మహిళా సమైక్యలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ కరుణఅజయ్ ప్రసాద్






**బషీరాబాద్ సెప్టెంబర్ 29( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయం ముందు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో మహిళలు ఉల్లాసంగా వేడుకలను జరుపుకున్నారు. అనేక రకాల పూలతో బతుకమ్మను అలంకరించి గౌరవములను పూజించారు.ఈ బతుకమ్మ వేడుకలకు మాజీ ఎంపీపీ కరుణఅజయ్ ప్రసాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి హాజరయ్యార ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మారావు,సీసీలు కవిత, సేవ్య, సచిన్,జగదీష్,సుల్తానా, నరసింహ, అంపయ్య%ఓ% కృష్ణ,జయ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి కోపం తగ్గేందుకే బతుకమ్మ పండుగ

## - చింతలూరు చెందిన పీజీ విద్యార్థిని షేర్ మానస



**రాయికల్ పట్టణం,సెప్టెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రకృతి కోపం తగ్గేందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పూర్వీకులు బతుకమ్మ పండుగ ఏర్పాటు చేశారని రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన పి.జి.విద్యార్థిని షేర్ మానస తెలిపారు.బతుకమ్మ పండుగ సందర్భంగా ఆమె తన రచనా వ్యాసంగాన్ని వార్తా లోకం ప్రతినిధి గట్టు లక్ష్మి నర్సయ్య కు పంపించారు.

పసిపాప బోసినవ్వుల రూపం ప్రకృతి. మనసు ప్రశాంతతకి ప్రతిరూపం ప్రకృతి. అలాంటి ప్రకృతికే కోపం వస్తే ఏం జరుగుతుందో? అని షేర్ మానస ఆందోళన వ్యక్తం చేశారు

అసలు ప్రకృతికి కోపం వచ్చేలా చేసింది ఎవరు?
ఎవరు అని అడిగితే ముమ్మాటికీ మనమే! అదే మానవత్వాన్ని చంపుతున్న మనుషులం! మహామనుషలం! ప్రకృతమ్మకి కోపం వస్తే ఏం జరుగుతుందో హెచ్చరిస్తూనే ఉంది. కానీ మనలో చలనం రాలేదని అన్నారు

ప్రకృతికి నిదర్శనం - బతుకమ్మ :
ప్రకృతి ఆరాధనగా 'బతుకమ్మ' చేసుకుంటాం. కానీ నూతన అలవాట్లుకు లోబడి, బతుకమ్మ పండుగ అర్థాన్నే మారుస్తున్నాము. ఏ దైవాన్ని అయినా పువ్వులతో పూజిస్తాము. కానీ పువ్వులనే దేవతలుగా భావించి పూజిస్తాము. అంతటి గొప్ప సంప్రదాయం మనది. కానీ ఆ సంప్రదాయాన్నే మంటకలిపే పనులు చేస్తున్నాము. ఎంతో గొప్ప పరమార్థం ఉన్న బతుకమ్మని, రానురాను అసలు అర్థం లేని, ఒక వినోదపు పండుగలా చేస్తున్నాము. బతుకమ్మ ఆడటం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. పాటలు పాడుతుంటే మెదడు నరాలు సక్రమంగా పనిచేస్తాయి. కంఠం బాగుపడుతుంది. సాహిత్యం, సాంస్కృతి కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. కానీ ఇప్పుడు ఆ పాటలే వినపడట్లేవు. పల్లెతనాన్ని తెలిపే పాటలను పాతరవెట్టి, ఫ్యాషన్ పాటలకు అలవాటు పడినము.
“”రామ రామ ఉయ్యాలో రామ శ్రీరామ ఉయ్యాలో....
ఇలాంటి పల్లె పాటల బదులు
“”రాను బొంబాయికి రాను..... అనే పాటలు రాజ్యమేలుతున్నాయి. అసలు బతుకమ్మకి, నే బొంబాయి రాను అనటానికి సంబంధం ఎంటో అర్థంకాదు.

బతుకమ్మ ఆడేప్పుడూ నడుము వంచి, గాజుల గలగలా మోతల్లో చప్పట్లు కొట్టుకుంటూ తిరిగితే ఎంతో అందం అలాగే ఎంతో ఆరోగ్యం కూడా. ఇలా ఆడితే మన శరీరానికి యోగలా జరిగి, రక్తప్రసరణ మెరుగవుతుంది. కానీ అలాంటి ఆరోగ్యం మనకెందుకు వద్దు కదా! ఇప్పటికి నాకు అర్థంకాని విషయం ఒకటే. 5 నిమిషాలు నడుము వంచి చప్పట్లు కొట్టలేనివారు, అదే డీజె చప్పుడు రాగానే కళ్ళు తాగిన కోతిలా కుప్పిగంతులు వేస్తారు. అసలు అదేలా సాధ్యం. నిజంగా ఇది విడ్డూరము కాదా! ఆరోగ్యకరమైన విధంగా ఆడమంటే ఎక్కడ లేని నొప్పులు అప్పుడే గుర్తొస్తాయి. కానీ అర్థం లేని డీజే పాటలకి మాత్రం ఎక్కడలేని శక్తి వచ్చి, కాలు ఆపకుండా దుంకుతూనే ఉంటారు.

ఇగో ఇలా మనం ప్రకృతికి విరుద్ధంగా, సంప్రదాయనికి విరుద్ధంగా చేస్తున్నాము కాబట్టే ప్రకృతికి కోపం వస్తుంది. భగ భగ మండిపోతున్నా తన హృదయం నుంచి వర్షాన్ని హెచ్చరికగా పంపుతుంది. కానీ మనకి అర్థంకాదే!
- చినుకమ్మ వాన చినుకమ్మ నేల చిన్నబోయె చూడూ బతుకమ్మ మేఘాల దాగుండి పోకమ్మా అని పాడాల్సింది.... కానీ ఇప్పుడూ
- చినుకమ్మ వాన చినుకమ్మ నేల పొంగిపోయె చూడు బతుకమ్మ చాలమ్మ ఇగ చాలమ్మ నువ్వు మేఘాల్లో దాగుండలమ్మా.......
అని పాడుకునే దుస్థితికి వచ్చాము.

మన ఆగడాలను భరించలేక, ఆదిలోనే హంసపాదు అన్నట్లు, సద్దుల బతుకమ్మ వరకూ తన ఆక్రోశాన్ని ఆపుకోలేని ఆ గంగమ్మతల్లి, ఎంగిలిపూల నాడే బతుకమ్మని తన ఒడిలోకి చేర్చుకుంటుంది.
ఇంత జరుగుతూన్న మనలోని మూర?త్వానికి అడ్డుకట్ట వేయకుంటే, మానవ మనుగడకే ముప్పు తప్పదని షేర్ మానస అన్నారు

## చింతలూరులో వైభవంగా అక్షరాభ్యాసం



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 29, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం చింతలూరు నవ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో లో ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతీ దేవి అవతారం లో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు వైభవంగా జరిపారు ఈ కార్యక్రమం లో పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు నవ దుర్గా సేవా సమితి ప్రముఖులు మక్కల సాయికుమార్ వేముల సురేష్, దానవేణి భరత్, ముంజం రాహుల్ అనుపురం సత్యం గౌడ్ ఉప్పు రాకేష్ ముంజం ప్రణయ్ కండ్లపెల్లి నవీన్ ముంజం వంశీ షేర్ రమణయ్య సంపంగి నాగరాజు చెల్ల రజిత తదితరులు పాల్గొన్నారు

# కూటమి నాయకులు చేసే అరాచకాలకు ధీటుగా - అధికారం వచ్చాక డిజిటల్ బుక్ ఒక్క బ్రహ్మాస్ ఆయుధం

## :-టీ.నాగరాజు(వైసిపి మండల కన్వీనర్), సయ్యద్.ముర్తుజాఅలి(మండల కో ఆప్టెడ్ మెంబర్)





**పాములపాడు సెప్టెంబర్ 29 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడులో వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ తెలుగు.నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలి, చెలిమిల్ల గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో అందరు నాయకులు, కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ యాప్ ఒక బ్రహ్మాస్ ఆయుధం అని స్కానర్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తెలుగు నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలీ, చెలిమిళ్ళ గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసే అరాచకాల వలన వైస్సార్సీపీ ముఖ్య నాయకులపై మరియు కార్యకర్తల మీద పెట్టె తప్పుడు కేసులు, దాడులు ఈ డిజిటల్ బుక్ లో సేవ్ అవుతాయని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ప్రతిఒక్క కార్యకర్త ఈ డిజిటల్ బుక్ యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలని, అది అందరికీ రక్షణగా నిలుస్తుందన్నారు. కూటమి నాయకులు చేసే తాటాకు చప్పుళ్లకు బయపడేది లేదని అందరికి అండగ నిలుస్తామని కార్యకర్తలలో అత్మ విశ్వాసం, ధైర్యాన్ని నింపడం జరిగిందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైసీపీ నేతలపై, కార్యకర్తలపై జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలు, మర్డర్లు, కక్షపూరిత చర్యలను అన్నింటిని రిజిస్టర్ చేసేందుకు రూపొందించిన డిజిటల్ బుక్ కోసం క్యూఆర్ కోడ్ ద్వార స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని కోరుతూ సోమవారం స్థానిక కార్యాలయంలో డిజిటల్ బుక్ లో నమోదు కొరకు రూపొందించిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కన పెట్టి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలపై దౌర్జన్యాలు, మర్డర్లు, కక్షసాధింపు చర్యలు, ఆస్తుల విధ్యంసం, ఆక్రమణలు, ఇలా అనేక అన్యాయాలకు తెరతీసిందని అన్నారు. ఇటువంటి చర్యలను కాలం మరచిపోవచ్చుని, జరిగిన అన్యాయాలను, అక్రమాలను మరచి పోకుండా బధ్రపరిచేందుకు వైఎస్సార్సీపీ అధినేత %ం% మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను రూపొందించడం జరిగిందని, ఇవ్వబడిన క్యూర్ కోడ్ ను స్కాన్ చేసి అందులో జరిగిన అన్యాయాలను రిజిస్టర్ చేయాలని కోరడం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన కాలంలో అధికారులు అన్యాయంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న చిన్న,చిన్న ఉద్యోగులను తొలగించడం జరుగుతుందని, ఇటువంటి వారు భవిషత్తులో జవాబు చెప్పకతప్పదని, మూల్యం చెల్లించక తప్పదని, వడ్డీతో సహా బదులు ఇవ్వాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలోచెలిమిల్ల గ్రామ సర్పంచ్- చంద్రా రెడ్డి, వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు లింగాల అంబయ్య, జబ్బార్, పుల్లయ్య, శివలింగం, జంషీర్ భాష, ఇంతియాజ్, ఇబ్రాహీం, సురేష్, దరగయ్య, స్వామిదాసు, ఓబన్న, ఓబులారెడ్డి, చలమరెడ్డి, కృష్ణా రెడ్డి, రఘురామిరెడ్డి, బండి వెంకటేశ్వర్లు, నరసింహులు, చరణ్, కమలాకర్, యుగంధర్ రెడ్డి, బానుముక్కల గ్రామ మాజీ సర్పంచ్- జె.బాలు నాయక్, ప్రభాకర్, లింగ స్వామి, కృపాకర్, రఘురాం రెడ్డి, శేషులు, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 79 ఫిర్యాదులు.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 29)** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 79 ఫిర్యాదులు వచ్చాయి.ఎయిడెడ్ స్కూల్ లో టీచర్ , క్లర్క్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి కర్నూలు కు చెందిన మాధవప్ప రూ. 14.50 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, ఎల్. వెంకయ్య నగర్ కు చెందిన కె. దొరస్వామి ఫిర్యాదు చేశారు. నేను బి. టెక్ చేశాను. ఒక ఫేక్ కాల్ వచ్చింది. ఫ్లిఫ్కార్ట్ డెలివర్ గా ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని, ఇంటర్వ్యూ అని , బయోడేటా ప్రొఫైల్ ఎంపిక చేశామని, వివరాలు అడిగి తీసుకున్నారు. ఆక్సిస్ బ్యాంక్ ఖాతా ఒపెన్ చేయించి, ఫీజు ల పేరుతో రూ. 12,500 కట్టించుకుని సైబర్ నేరగాళ్లు మోసం చేశారని కర్నూలు, మద్దూర్ సుబ్బారెడ్డి నగర్ కు చెందిన సోహేల్ ఫిర్యాదు చేశారు.నా సంతకాలతో రూ. 20 లక్షలకు నకిలీ ప్రొంసరినోట్లు సృష్టించి కుట్ర పూరితంగా మోసం చేస్తున్న నన్నూరు లో పని చేస్తున్న ఆదినారాయణ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ కు చెందిన జి. రామేశ్వరరెడ్డి ఫిర్యాదు చేశారు. మా అమ్మ నాగమణి (38) ఒక వారం రోజుల నుండి కనపడుట లేదని ఆచూకి తెలిపి న్యాయం చేయాలని , బుధవార పేటకు చెందిన ఒక ఆటో డ్రైవర్ పై అనుమానం ఉందని న్యాయం చేయాలని కర్నూలు బుధవార పేటకు చెందిన కుమారుడు గణేష్, కుమార్తె రాణి ఫిర్యాదు చేశారు. పొలంలో కంది, సజ్జ పంటను వేసుకున్నాము. చేతికి వచ్చిన పంటను కోత కోసే లోపు బాజిగిరితో కలిసి కొందర వ్యక్తులు దౌర్జన్యంగా మా పంటను కోసుకుని వెళ్లారని నష్టం పరిహారం ఇప్పించాలని గోనెగండ్ల మండలం, పెద్దనాటూరు గ్రామానికి చెందిన దస్తగిరి ఫిర్యాదు చేశారు. నాకు ముగ్గురు కుమారులు , నా రెండవ కుమారుడు టి. కుమార్ ఆస్తి గురించి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని న్యాయం చేయాలని కర్నూలు, రాఘవేంద్ర నగర్ కు చెందిన సుబ్రమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా , సిఐ లు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత

**1 లక్ష 42 వేల మందికి గుండె జబ్బులకు చికిత్స అందించాం**

**గుండెచప్పుడు ఆగకుండా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల సమాజానికి శుభాకాంక్షలు**

**ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**







**అనంతపురం ( వైద్యం ) సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని శారదా నగర్ లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించిన వరల్డ్ హార్ట్ డే - 2025 మరియు కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో 100 ఇమేజ్ గైడెడ్ పీసీఐ ( ఐ వి యు ఎస్ )లు, 500 యాంజియోప్లాస్టీ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.విజయశ్రీ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.కేఎల్.సుబ్రహ్మణ్యం, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.బెనేడిక్ట్ కొజిల్లో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుండెచప్పుడు ఆగకుండా విశిష్టమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల సమాజానికి శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలియజేశారు. 25 ఏళ్లుగా వరల్డ్ హార్ట్ డే జరుగుతోందని, ఈ సంవత్సరం నినాదం "ఒక బీట్ కూడా మిస్ అవ్వలేదు" అంటే హృదయ వ్యాధులపై అవగాహన పెంచడం ద్వారా మన ప్రాణాలను, మన ప్రియమైన వారి ప్రాణాలను కోల్పోకూడదని సూచిస్తోందని, దీనిపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు, నివారణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బుల కారణంగా మరణిస్తున్న వారి సంఖ్య 20 శాతంగా ఉందని, అయితే 80 శాతం నివారించదగ్గ జబ్బు ఇదని, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే గుండె జబ్బు బారిన పడకుండా కాపాడుకునే అవకాశం ఉందన్నారు. మన రాష్ట్రంలో కూడా వస్తున్న వ్యాధుల్లో 18 నుంచి 22 శాతం గుండె జబ్బులకు సంబంధించినవి అని, మరణాలు కూడా దీని కారణంగా జరుగుతున్నాయన్నారు. దీనికోసం విస్తృతంగా గుండె జబ్బులపై అవగాహన కల్పించడం, ప్రజలను ఆదుకోవడం కోసం క్యాథ్ ల్యాబ్ లను పటిష్ట పరచడం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఒంగోలు, కడపలో క్యాథ్ ల్యాబ్ లను ప్రారంభించడం జరిగిందని, గత 15 నెలలుగా 1 లక్ష 42 వేల మందికి డా.ఎన్టీఆర్ వైద్య సేవ కింద గుండె జబ్బులకు సంబంధించిన వ్యాధులకు చికిత్స అందించడం జరిగిందని, దానికోసం 1 వెయ్యి 4 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరీ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో గోల్డెన్ అవర్ లో ప్రాణాలు పోకుండా ఉండేందుకోసం 175 సి.హెచ్.సిలలో, 54 ఏరియా హాస్పిటల్ లలో, 9 జిల్లా ఆస్పత్రులలో 45 వేల రూపాయలు విలువ చేసే టెనెక్టిప్ ప్లేజ్ అనే ఇంజక్షన్ ని ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. ఎవరైనా గుండె జబ్బులతో వస్తే వారికి గోల్డెన్ అవర్ లో ఇంజక్షన్ ఇవ్వడం ద్వారా వారి ప్రాణాలు పోకుండా ఉండేందుకు అవకాశం ఉందని, ఈ స్టెమీ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 15 నెలలుగా ప్రారంభించిన నాటి నుండి 3,450 మంది ప్రాణాలను గోల్డెన్ అవర్ లో కాపాడడం జరిగిందని, ఇది కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం మీద ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. ఇంజక్షన్ మీద ఏడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. గత ఏడాది కిందట అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇంట్రా వ్యాస్కులర్ అల్ట్రా సౌండ్ ని కియా వారి సహకారంతో అధునాతన ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడి కార్డియాలజీ విభాగం 100 ఐ వి యు ఎస్ గైడెడ్ యాంజియోప్లాస్టీలు (ఇంట్రావాస్కులర్ అల్ట్రాసౌండ్ ) , 500 యాంజియోప్లాస్టీలు , 1400 యాంజియోగ్రామ్లు పేద ప్రజల కోసం ఎన్ టి ఆర్ హెల్త్ కార్యాల్, అనంతపురంలో విజయవంతంగా పూర్తిచేసిందన్నారు. ఇందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బందికి, కార్డియాలజిస్ట్ డా.సుభాష్ చంద్రబోస్ ని, అసోసియేట్ ప్రొఫెసర్లను మంత్రి అభినందించారు. ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా, జిజిహెచ్ లో, అతి ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ లో గాని ఇటువంటి అధునాతనమైన పరికరాలు లేవని, ఇంత అధునాతన సర్జరీలు ఇంతవరకు చేయలేదని, అటువంటిది అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ సర్జరీలు జరుగుతున్నాయని, ఇక్కడ ఒక్కొక్కటి 8 నుంచి 9 లక్షల ఖరీదైన ఐ వి యు ఎస్ గైడెడ్ యాంజియోప్లాస్టీలు చేయడం జరిగిందన్నారు. పేదలకు నాణ్యమైన, ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించే ప్రయత్నం జిజిహెచ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా జరిగిందని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఆసుపత్రులలో క్యాన్సర్ వ్యవస్థను మెరుగు పరిచే కార్యక్రమం మొదలుపెట్టామన్నారు.


**ఆసుపత్రి అభివృద్ధికి జిల్లా యంత్రాంగం సహకారం అందిస్తాం**

**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్ లను జిజిహెచ్ సూపరింటెండెంట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటర్ తదితరులు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా.సుభాష్ చంద్రబోస్, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయినా శ్రీశ్రీ పండిత ఆనంద తీర్థ స్వామీజీ వైకుంఠ ప్రాప్తిని పొందారు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** వ్యాకరణ శాస్త్ర – సంస్కృత పండితుడు, ఆయుర్వేద– చతుర్వేద పండితులు , సరస్వతీ పుత్రుడు ఆత్మకూరు ఆర్ఎస్ఎస్ శాఖ స్థాపితుడు అయినా శ్రీ శ్రీ పండిత ఆనంద తీర్థ స్వామీజీ సోమవారం అర్ధరాత్రి ఒకటిన్నర సమయంలో స్వర్గ ప్రాప్తిని పొందారు. ఆనంద తీర్థ స్వాముల వారు వందలాదిమంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను తయారు చేయడమే కాక కుల మత బేధాలు లేకుండా ఎంతోమందికి తమ ఆయుర్వేద వైద్యం ద్వారా, అంత్రల ద్వారా చిన్న పెద్ద తేడా లేకుండా అనేక అనారోగ్యాలకు వందలాది మందికి తనదైన శైలిలో వైద్య సేవలను అందించారు.ఆనంద తీర్థ స్వాముల వారు మహా పండితులు, చతుర్వేదాలు నేర్చిన వ్యక్తి. సంస్కృతంలో అనేక గ్రంథాలు రచించడమే కాకుండా పది రకాల భాషలలో అనర్గళంగా మాట్లాడగలగడం వీరి గొప్పతనం. ఇంత గొప్ప వ్యక్తి ఇక ఆత్మకూరులో లేరని చెప్పుకోవడం దుఃఖించదగ్గ విషయము. శ్రీశ్రీశ్రీ ఆనంద తీర్థ స్వాముల వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆత్మకూరులో గల హిందూ ముస్లిం క్రైస్తవులంతా వారి వారి పరమాత్మున్ని ప్రార్థించడం జరిగింది.

# పండ్లు మొక్కల నిర్వహణపై నర్సరీ

## లబ్ధిదారులకు రైతులకు శిక్షణ కార్యక్రమం



**గుత్తి సెప్టెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం స్ఫోర్డెస్ ఎన్జీవో వారి ఆధ్వర్యంలో వాబీటెక్ మరియు ఇండియన్ రైల్వేస్ వారి సహకారంతో రెండు రోజుల శిక్షణ తరగతులు స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డు సందు నర్సరీ లబ్ధిదారులకు మరియు ఉద్యాన పంటల నిర్వాహకులు సంబంధించి టెక్నికల్ ట్రైనింగ్ ను అందించడానికి అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు విచ్చేశారు అనంతపురం జిల్లా రైతులకు వారి యొక్క నేలకు అనువైన పంటల కొరకు తగు సూచనలు వాటి ఆవశ్యకత పెరుగుదల మరియు దిగుబడి వివరాలను రైతులతో చర్చించడం జరిగింది ఇందులో భాగంగా కొన్ని వీడియోల రూపంలో రైతులకు చూపించడం జరిగింది రైతులకు గ్రాఫ్టింగ్ పద్ధతులు అనేక మెలకువలు నేర్పించడం జరిగింది,ఈ సందర్భంగా గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సహకారం తో నూతనం గా ఎన్నిక కాబడిన అగ్రికల్చర్ మార్కెట్ యాడ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో బసినేపల్లి బదినేపల్లి తండా బాలప్ప నాయక్ మరియు గోవిందు , లచ్చన్న పల్లి , మాజీ సర్పంచ్ సుంకన్న గుత్తి సుంకన్న ధర్మాపురం మాజీ సర్పంచ్ కృష్ణారావు మునిస్వామి ప్రకాష్ రైతుల చెట్నేపల్లి కుమార్ రైతులు తోటల పెంపకం దారులు, వివిధ గ్రామాల రైతులు, టీం లీడర్ బాలాజీ మరియు ఫీల్డ్ అసోసియేట్స్ జాకీర్ హుస్సేన్, కలందర్ భాష, శివకుమార్, అరుణ కుమారి, తన్వర్ మరియు లబ్ధిదారులు రైతులు పాల్గొన్నారు ,

# నియోజకవర్గం అభివృద్ధికి మీ సహకారం అందించండి

## జిల్లా నూతన కలెక్టర్, ఎస్పీలకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ విజ్ఞప్తి





**శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని శ్రీ సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఐపీఎస్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ లకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ విజ్ఞప్తి చేశారు. సోమవారం పుట్టపర్తికి వచ్చిన ఎమ్మెల్యే సునీతమ్మ కలెక్టర్ ను గౌరవపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిస్థితుల గురించి కలెక్టర్ కు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి మీ సహకారం అవసరమని వివరించారు. మరోవైపు జిల్లా పోలీస్ కార్యాలయానికి వెళ్లి ఎస్పీ సతీష్ కుమార్ ను కలిశారు. రాప్తాడు నియోజకవర్గంలో శాంతి భద్రతల గురించి చర్చించారు. మూడు మండలాల పరిధిలో గతంలో జరిగిన పరిణామాల్ని వివరించారు. శాంతి భద్రతల పరంగా తాము పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. నియోజకవర్గంలో శాంతియుత వాతావరణం ఉండాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే సునీతమ్మ తెలిపారు.

# దేవీ నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్ సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు సరస్వతి దేవి అలంకార శ్రీ. కన్యాకాపరమేశ్వరి అమ్మవారి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో భాగంగా శ్రీ శ్రీ. కన్యాకాపరమేశ్వర అమ్మ వారిని దర్శించుకోవడం చాలా సంతోషం అని నియోజకవర్గ ప్రజలందరికి ముందుగా దసరా శుభాకాంక్షలు అని తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో పత్తి హిమ బిందు , ముక్కన్న, గుణశేఖర్, బందారు రామన్న చౌదరి, కృపాకర్,బీస్ కృష్ణారెడ్డి, మాత్యనాయక్, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ ప్రాముఖ్యత పై పరిశీలన

## డా. బి.ఎన్. శ్రీదేవి. సిడిపిఓ



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లాలో సెప్టెంబర్ నెలలో పోషణ మాహ్ కార్యక్రమంలో, ఈసీసీఈ (ప్రారంభ శిశు సంరక్షణ మరియు విద్య) లో పిల్లల పోషణ, బాల్యారంభ విద్య ప్రాముఖ్యతపై ఆర్ డి ఓ తో పరిశీలన జరిగింది. పరిశీలనలో చిన్నారుల ఆరోగ్యకరమైన పెరుగుదల, సమగ్ర అభివృద్ధి కోసం పోషకాహారం, బాల్యారంభ విద్య సమన్వయంగా అందించడం అవసరమని ఆర్డిఓ, సిడిపిఓ లు, ఇతర అధికారులు వివరించారు. ఈ కార్యక్రమం పిల్లల భవిష్యత్తు, ఆరోగ్య మరియు విద్య కోసం ఎంతో ఉపయోగకరంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంలో ఆర్డిఓ, ఈసీసీఈ గోడపత్రికలను ఆవిష్కరించి విడుదల చేశారు. కార్యక్రమంలో ఎం. భారతి (సిడిపిఓ, నార్పల), సి. లలితమ్మ (సిడిపిఓ, సింగనమల), అనురాధ (ఏ టి పి అర్బన్ సిడిపిఓ), రామ్ మోహన్ (ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్) హాజరయ్యారు.

## కంచికచర్లలో 'శ్రీ వెంకటేశ్వర పచ్చళ్ళు సెంటర్' ప్రారంభం



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల సెప్టెంబర్29 (రిపబ్లిక్ న్యూస్)** కంచికచర్ల పట్టణం, శివాలయం రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర పచ్చళ్ళు సెంటర్ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం ఘనంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) మరియు కూటమి నేతలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, స్థానికం గా ఏర్పాటు అవుతున్న ఈ తరహా వ్యాపారాలు గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి దోహదపడతా యనీ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయనీ తెలిపారు. ఆమె శ్రీ వెంకటేశ్వర పచ్చళ్ళు సెంటర్ యాజమాన్యానికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్సవ ట్రాక్టర్ దాత కడకుంట్ల గంగాధర్ కు సన్మానం



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బతుకమ్మ పండుగ, దుర్గమాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గత 04 సంవత్సరాల నుండి ట్రాక్టర్ దాతగా వ్యవహరిస్తున్న కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల గంగాధర్ – లావణ్య దంపతులను సోమవారం రోజున ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

## బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ నాయకుల చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు**



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన 35 మంది నాయకులు, కార్యకర్తలు సోమవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సింగిరెడ్డి శేఖర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రాజ గంగారెడ్డి, కుర్మా మల్లేష్, గడ్డం రామిరెడ్డి, స్వామిరెడ్డి, జగన్, బైరి నాగరాజు, పాల దివాకర్ తదితరులు పార్టీలో చేరగా, జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ చేపట్టిన పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తొలి జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్, నాగులపేట తాజా మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో పచ్చదనం పెంపొందించేందుకు నూతన దశ ప్రారంభం

**గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ కొత్త డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ కొత్త డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో రాష్ట్రంలో పచ్చదనం పెంపొందిం చేందుకు సంస్థ మరియు ప్రజల భాగస్వామ్యంతో కృషి కొనసా గించనున్నట్లు చైర్ పర్సన్ ఎం. సుగుణమ్మ ప్రకటించారు. వాతావరణంలో అనూహ్య మార్పులను అరికట్టేందుకు పచ్చదనాన్ని అభివృద్ధి చేయడం అత్యవసరమని గుర్తు చేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తో సమన్వయం లో పార్కులు, గ్రీన్ కవర్ విస్తరింపుతో హరితాంధ్రప్రదేశ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కంచికచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, సెప్టెంబర్ 29:(రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ఇటీవల నందమూరి బాలకృష్ణ గురించి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కంచికచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు, అభిప్రాయాల స్వేచ్ఛ పేరిట వ్యక్తిగత విమర్శలు చేయడం క్షమించరానిదని హెచ్చరించారు.
"బాలకృష్ణ సామాజిక సేవా మార్గంలో చిరస్మరణీయ సేవలు అందిస్తున్నారు. బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా వేలాదిమందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, వేలాది ప్రాణాలను రక్షించిన ఘనత ఆయనది. వరుసగా మూడు సార్లు హిందూపురం నియోజక వర్గం నుంచి గెలిచిన ప్రజా స్వామ్య విజయాలు ఆయన ప్రజాదరణకు నిదర్శనం," అని కోగంటి బాబు పేర్కొన్నారు.ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి స్థాయి, బాధ్యత మర్చిపోతూ ఈ విధంగా మాట్లాడడం తగదని, ప్రజలంతా చూస్తున్నారని, గతంలో తానే స్వయంగా "వైకాపా ఓడితే ముందుగా రాజీనామా చేస్తా" అన్న మాట గుర్తుచేస్తూ, ఇప్పుడు ఆ మాటపై నిలబడాలని సవాల్ చేశారు. అంతేకాక, వైసీపీ మంత్రులు అసెంబ్లీలో అసభ్య భాష వాడినప్పుడు ఎక్కడ దాగిపోతావు? ఇప్పుడు ధైర్యం గా విమర్శలు చేయడానికి కారణం ఏమిటి? అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలు అమలవ్వడం, మెడికల్ కాలేజీల ఏర్పాటు, పాలనలో పారదర్శకత చూస్తే మీ గుండెల్లో గుబులు రావడం సహజమని ఎద్దేవా చేశారు.
"నందిగామ నియోజకవర్గాన్ని దోచుకుని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి బటన్ నొక్కుడు పేరుతో వేలకోట్ల ప్రజాధనాన్ని దోచిన తర్వాత, నీతి, మౌలిక సదుపాయాలపై మాట్లాడే హక్కు మీకు లేదు. నోటికి అదుపు లేకుండా వాగడం కొనసాగిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది" అంటూ అరుణ్ కుమార్‌కు గట్టిగ సూచించారు. **కోగంటి బాబు హితవు:**"వ్యక్తిగత విమర్శలు కాకుండా ప్రజల సమస్యలపై మాట్లాడండి. లేదంటే ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్తారు."

# తగ్గిన బాల్య వివాహాలు!

**- దేశంలో 2019-21 నాటికి నిమిషానికి మూడు బాల్యవివాహాలు**

**- ప్రస్తుతం దేశంలో రోజుకు మూడు మాత్రమే - జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ రిపోర్ట్‌లో వెల్లడి**

**- జిల్లాలో 450 బాల్యవివాహాల నిలుపుదల - సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ బి.రమేశ్**

**తాండూరు, సెప్టెంబర్ 29(ప్రజా రిపబ్లిక్):** దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు తగ్గుముఖం పట్టాయని జిల్లా కోఆర్డినేటర్ బి.రమేశ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ విడుదల చేసిన "టిప్పింగ్ పాయింట్ టు జీరో: ఎవిడెన్స్ టు వర్డ్స్ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ప్రకారం బాలికల్లో బాల్యవివాహాల రేటు 69 శాతానికి తగ్గగా.. అబ్బాయిల్లో 72 శాతానికి పడిపోయిందని తెలిపారు. 2019 – 21 వరకు దేశంలో ప్రతి నిమిషానికి మూడు బాల్య వివాహాలు జరిగేవని, ప్రస్తుతం రోజుకు మూడు మాత్రమే జరుగుతున్నాయని చెప్పారు. బాల్య వివాహాలు తగ్గుముఖం పట్టడాన్ని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభూ భారతదేశాన్ని ప్రపంచానికి ఒక బ్లూ ప్రింట్‌గా అభివర్ణించారు. గత రెండేళ్లుగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ సహకారంతో, సాధన ఎన్జీవో ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని 150 గ్రామాల్లో బాల్య వివాహాలను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 450 బాల్య వివాహాలను ఆపడం జరిగిందని వెల్లడించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల సహకారంతో పాఠశాలలు, పంచాయతీలు, మత ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జిల్లాలో బాల్య వివాహాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మీడియా ప్రతినిధులకు సాధన సంస్థ తరఫున రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నవరం గ్రామంలో శరన్నవరాత్రి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది



**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు సెప్టెంబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం, వీరులపాడు మండలం వి అన్నవరం గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అతి భక్తిశ్రద్ధతో పూజా కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం లో ఏర్పాటు చేసిన కనకదుర్గ మాత విగ్రహాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థించారు. పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి దర్శనం పొందారు. ఎమ్మెల్యే గ్రామస్థులతో మమేకమై వారి అభిప్రాయా లను వినడం జరిగింది.శరన్నవరాత్రులు మన సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్న ఆమె, "అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ తో కార్యక్రమాన్ని ముగించారు. గ్రామస్థులు ఎమ్మెల్యే ను ఆత్మీయంగా ఆహ్వానించి, కృతజ్ఞతలు తెలిపారు.

## సెల్ ఫోన్ ఇవ్వలేదని బాలుడి ఆత్మహత్య



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 29, ( రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరు మున్సిపల్ పరిధిలో విషాద ఘటన జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. ఎమ్మిగనూరు మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన శేఖర్, శారద ల కుమారుడు పవన్(11) ఓ ప్రైవేట్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. సెల్ఫోన్ ఎక్కువగా చూస్తున్నాడని తల్లిదండ్రులు అతడిని మందలించారు. ఆ తర్వాత ఫోన్ లాక్కోవడంతో బాలుడు మనస్తాపానికి గురయ్యాడు. ఇంట్లోనే బాత్రూంలోకి వెళ్లి ఉరేసుకోగా వెంటనే కుటుంబ సభ్యులు గుర్తించి ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందాడని వైద్యులు తెలిపినట్లు వారన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడ చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నవోదయ కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలి

**- రాష్ట్ర బిఎస్ఎస్ రామతీర్థం అమ్రేష్**



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 29, (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లాలో అనాథరైజ్ డ్ గా విద్యార్థుల తల్లిదండ్రులతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ నవోదయ కోచింగ్ సెంటర్లు పేరుతో కోచింగ్లు నిర్వహిస్తున్న విక్టరీ, విన్నర్, టాపర్ విజేత, తదితర కోచింగ్ సెంటర్లపై తక్షణమే చర్యలు తీసుకొని సీజ్ చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ అట్టాడ సిరి కి బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా అమరేష్ మాట్లాడుతూ ఐదవ తరగతి నవోదయ లో చదువుటకు గ్రామీణ స్థాయి విద్యార్థులు ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ ద్వారా పాస్ కావాలంటే కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటున్న పిల్లలతో పోటీ పడలేకపోతున్నారని దీని ద్వారా గ్రామీణ స్థాయి ప్రతిభ దెబ్బతింటుందని అన్నారు గ్రామీణ స్థాయిలో చదువుతున్న నాలుగు, ఐదవ తరగతి విద్యార్థులకు ప్రధాన సంఖ్యలు, కల్పిత సంఖ్యలు, సహజ సంఖ్యలు, పూర్ణాంకాలు, పూర్ణ సంఖ్యలు వీటిపై అవగాహన ఉండదన్నారు కోచింగ్ సెంటర్లలో ఉన్న విద్యార్థులకు వీరికి చాలా వ్యత్యాసం అన్నారు, అలాంటప్పుడు గ్రామీణ స్థాయి విద్యార్థులు నవోదయ ఎంట్రన్స్ లో ఎలా పాస్ అవుతారని వారితో పోటీ ఎలా పడతారని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ అట్టాడ సిరి స్పందిస్తూ డీఈఓ శ్యాముల్ ని తక్షణమే విచారణ చేసి అనాథరైజ్డ్ గా నిర్వహిస్తున్న సెంటర్లలను సీజ్ చేయాలని ఆర్డర్ పాస్ చేశారు.

## ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

**కిమ్స్ సవీర వైద్యులు -కిమ్స్ సవీర హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**





**అనంతపురం ( వైద్యం ), సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):**వయసుతో సంబంధం లేకుండా గుండె సమస్యలు అధికమవుతున్నాయని కిమ్స్ సవీర సీనియర్ కార్డియాలజిస్ట్ డా. బాల కిషోర్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లాక్ టవర్ వద్ద కిమ్స్ సవీర హాస్పిటల్ ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డా. సందీప్ ఎం. మాట్లాడుతూ జీవనశైలిలో భాగంగా యువత ఇంటికే పరిమితం అవుతున్నారు. ఫోన్లు, ల్యాప్ టాప్ లు, టీవీల ముందు కూర్చుని కాలక్షేపం చేస్తున్నారని కానీ పార్కులకు వెళ్లడం గానీ వ్యాయామాలు గానీ చేయడం లేదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వయసుతో తేడా లేకుండా పుట్టిన శిశువు నుండి పెద్దవారికి వరకు గుండె సమస్యలు వస్తున్నాయి. కావున ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయడం తమ దినచర్యలో భాగంగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్డియాలజిస్టులు డా. ప్రదీప్, డా. స్పందన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భారతదేశంలో 30 లక్షల మంది గుండె సమస్యలతో మరణిస్తున్నారని, కావున "నివారణే చికిత్స కంటే ఉత్తమం" అని ఉద్ఘాటించారు. గుండె జబ్బుల నివారణ, గుండె ఆరోగ్యంకోసం వ్యాయామం, మంచి నిద్ర , ఆరోగ్యకరమైన ఆహారం తప్పనిసరి అని తెలిపారు.అనంతరం కిమ్స్ సవీర రిజనల్ సీఓఓ సిద్దా రెడ్డి మాట్లాడుతూ కిమ్స్ సవీర అత్యాధునిక రెండు క్యాత్ ల్యాబ్ లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అతి పెద్ద కార్డియాలజీ బృందం తమ హాస్పిటల్ ఉందన్నారు. అంతర్జాతీయ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వాసుల కోసం ప్రత్యేక గుండె హెల్త్ చెకప్ ప్యాకేజీని తీసుకవచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవీర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి పూజతో పాఠశాల పిల్లలకు సన్మానం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్29 (రిపబ్లిక్ న్యూస్)**
విశ్వావసు నామ సంవత్సర ఆశ్వీయుజ మాసం శరన్నవరాత్రి వేడుకల ఎనిమిదవ రోజున అమ్మ జ్ఞాన సరస్వతిగా భక్తుల చేత పూజించబడి, ప్రతి ఒక్కరికీ విజ్ఞానం ప్రసాదమైంది. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్క రించుకుని ఎన్ఎస్ఆర్ చారిటబుల్ సొసైటీ వారు విద్యార్థులకు పూజించిన పెన్నులు, చాక్లెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రకాశ్ నందిరాజు, గౌరవ అధ్యక్షురాలు నాగలక్ష్మి దేవి, సెక్రటరీ, ట్రెజరర్ రాజా హనుమంతరావు, నందిరాజు కల్పన, సభ్యులు మేఘన, సాయిమణిశర్మ, కరుణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజ్ఞానాన్ని ప్రోత్సహించడంలో ముఖ్యమైన కట్టుబాటును ప్రదర్శించింది.

## వర్షానికి నష్టపోయిన చేనేతలను కేంద్ర, రాష్ట్రాలు ఆదుకోవాలి



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 29,( రిపబ్లిక్ న్యూస్):**
వర్షానికి నష్టపోయిన చేనేత కుటుంబాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి బికాలప్ప అధ్యక్షులు ఉపాధ్యక్షులు కే లక్ష్మన్న కే కృష్ణ సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం
పట్టణంలో 4 5 6 వార్డులలో ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత కుటుంబాలను పరిశీలించడమైనది 26 27 తేదీల్లో కురిసిన భారీ వర్షం కు పూర్తిగా ఉపాధి లేకుండా పస్తులతో ఉన్నటువంటి చేనేత కార్మికులను సంఘం ఆధ్వర్యంలో పరిశీలించి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ రెండు మూడు రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు నల్లరేగడి స్థలంలో ఉన్న శివన్న నగర్ ప్రాంతంలో దాదాపు 450 మంది చేనేత కార్మికుల కుటుంబాలు ఆరు రోజులు పాటు భారీ వర్షాల వల్ల మగ్గంలోకి వర్షపు నీరు నిరంతరం వస్తున్నాయని వీటిని తీసేయడానికి మోటార్లు పెట్టి బయటకు పంపాల్సిన అవసరం వచ్చిందని ముడి సరుకు పట్టుచీరలు జెర్రీ నూలు దారము మొట్టమొ దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం పరిచారు ప్రకృతి వైపరీత్యాల సంక్షేమ పథకం కింద చేనేత కార్మిక కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే , తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించి చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా చేనేత ఏ డి హెచ్ ఆఫీసు బృందం అధికారులు చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఏపీ చేనేత కార్మిక సంఘం సిఐటియు డివైఎఫ్ఐ సంఘాలు ప్రభుత్వాన్ని కోరినాయి


## ఎమ్మిగనూరు మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సెల్ గా ఎమ్. కె. గురు రాజారావు ఎన్నిక



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 29, (రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు మున్సిపాలిటీ న్యాయ సలహాదారుగా సీనియర్ న్యాయవాది ఎమ్. కె. గురు రాజారావును నియమిస్తూ మున్సిపల్ చైర్మన్ రఘునాథ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరి పదవీకాలం మూడేళ్లు. గతంలోనూ న్యాయ సలహాదారుగా పనిచేసిన ఎమ్. కె. గురు రాజారావు, లోక్ అదాలత్ లో మున్సిపాలిటి తరఫున వేల రూపాయలు మున్సిపాలిటీకి జమ కావడానికి కృషి చేశారు. ఎంపిక ప్రక్రియ 06.08.2025వ తేదీ 1163/2019/1 ద్వారా దరఖాస్తులను ఆహ్వానించగా ముగ్గురు న్యాయవాదులు: ఎం.కె. గురురాజారావు, ఎస్.జి. గురు ప్రసాద్ మరియు ఎం.జి. నర్సారెడ్డి లు దరఖాస్తులు చేసుకోగా, మున్సిపల్ కౌన్సిలర్లు తమ,తమసిఫార్సులను చైర్మన్‌కు సమర్పించారు, దీని ఫలితంగా ఎం.కె. గురురాజారావుకు అనుకూలంగా తీర్మానం చేయబడింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "31.08.2028 వరకు వరుసగా 3వసారి ఎమ్మిగనూరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఎన్నికవడం నాకు గౌరవంగా ఉంది" అని తన కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, నాపై నమ్మకం ఉంచినందుకు నాయకులకు మరియు మున్సిపల్ కౌన్సిలర్లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ మద్దతు మరియు ప్రోత్సాహమే ఈ గౌరవానికి చోదక శక్తి. ఈ కార్యాలయం యొక్క విలువలను నిలబెట్టడానికి అంకితభావం, సమగ్రత మరియు నిబద్ధతతో నా విధులను నిర్వర్తించడం కొనసాగిస్తానని నేను మీకు హామీ ఇస్తున్నాను." అని అన్నారు.ద

## మూల నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి ఆలయంలో ప్రత్యేక దర్శనాలు

**జనసేన జిల్లా అధ్యక్షుడు ఉదయభాను**



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, సెప్టెంబర్ 29: (రిపబ్లిక్ న్యూస్)**శ్రీ దుర్గమల్లేశ్వర స్వామి వారి దేవాలయం, దుర్గాపురం %-% జగ్గయ్యపేటలో శరన్నవరాత్రుల సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా, అమ్మవారి జన్మనక్షత్రమైన మూల నక్షత్రం రోజున అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ పవిత్ర సందర్భంలో, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక జనసేన కార్యకర్తలు, పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. శరన్నవరాత్రుల సందర్భంగా రోజువారీగా అమ్మవారు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.

# కూటమి ప్రభుత్వం,అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి





**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 29, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం ఓర్వకల్లుమండలంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఉల్లి, పత్తి పంటలను పరిశీలించారు.
రైతుల పొలాల్లో నీటిముగ్గలో కూరుకుపోయిన పంటలు, కూలిపోయిన మొక్కలు, పాడైపోయిన పంటల స్థితిని రైతులు స్వయంగా ఆయనకు వివరించారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న అయన ప్రభుత్వ తీరును ఎండగట్టిన కాటసాని రాంభూపాల్ రెడ్డి
ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.
పంట పొలాల్లో నీరు ఉండడం ఈ వర్షానికి పత్తి కాయలు బూజు పట్టి కూలిపోయాయి రైతుకు ఏ విధంగా కూడా న్యాయం జరగని పరిస్థితి.
రైతులకు ఎరువులు, విత్తనాలు, సాగు కోసం అవసరమైన ఇతర వస్తువులు అందించడా తక్షణ సహాయ చర్యలు తీసుకోవడం ద్వారా రైతులు భవిష్యత్తులో వ్యవసాయ కార్యకలాపాలను సక్రమంగా కొనసాగించగలరని అన్నారు.
అదే మా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రాఫ్ఇన్సూరెన్స్ కింద ఆర్ బి కి సెంటర్లలో ప్రతి ఒక్క రైతు ఒక్క రూపాయి కడితే వారి భూములు కూడా ఇన్సూరెన్స్ ఇచ్చిన ఘనత మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ది అని రైతులందరూ మర్చిపోవద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను.
తెలుగుదేశం నాయకుడు మాట్లాడుతున్నారు వైసిపి వాళ్లకు పని లేక తిరుగుతున్నారు అని. తెలుగుదేశం నాయకులను ఒకటే కోరుతున్నాను.మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన రైతులకు న్యాయం చేయండి.
మీరు ఒకసారి రైతుల ముందరికి రండి పోదాం. ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు ఏవిధంగా ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం వచ్చిన సంవత్సరం నరలో రైతులు పరిస్థితి ఏందో చూడండి.మీరు ఏ గ్రామము మీరే చెప్పండి అదే గ్రామంలోకి పోదాం రైతులతో మాట్లాడుదాం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బాగుందా రైతులకు తెలుగుదేశం గవర్నమెంట్ బాగుందా చెప్తే మీరు చెప్పినట్టు రైతులు తెలుగుదేశం ప్రభుత్వం బాగుందని చెప్తే మీకు ఫుడ్ దగ్గర అసలు చెప్తాం.ఒకసారి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ దానికి రేటు లేకపోతే టమోటా మరియు ఉల్లి కూడా కేజీ ?100 అమ్మిన పరిస్థితి సామాన్య ప్రజలు అన్యాయం అయిపోతారు అని ఉల్లి ఎంత రేటు పెట్టి కొనలేరు అని రైతు బజార్లలో మొత్తం సబ్సిడీ రేట్లు ఇప్పించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ది.తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక యూరియా దొరకడం లేదు.తెలుగుదేశం నాయకులకు మీరు ఏది చెప్తే అది రాసే మీడియా పత్రికలు మీ చేతిలో ఉన్నాయనుకుంటే మీడియా మేనేజ్మెంట్ ను కోరుకునేది ఒకటే నిజ నిజాలు రాయండి ప్రజల్లోకి రండి రైతుల విషయాలు ఒకసారి ఆలోచించండి రైతులకు ఏ అన్యం జరిగింది అనేది చూడండి.మార్కెట్ యార్డులలో చూస్తే 300, 400 రూపాయలు రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. దానికి వాళ్లకు కమిషన్ వసూలు చేయడం మొత్తం 1200 కూడా నాలుగు పర్సెంట్ పెట్టి 2% అంటే ఏ విధంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారో చూడండి.తెలుగుదేశం ప్రభుత్వంలో వడ్లు ఎవ్వరు కూడా కొనలేని పరిస్థితి ఆరోజు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 2000 నుంచి 2,500 రూపాయలు అమ్మిన పరిస్థితి ఉంది.రైతు ఏ విధంగా బతకగలడు ఒకసారి ఆలోచించండి రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది తప్ప. రైతు కడుపు కాళీ రైతు ఆక్రోషపడి మాకు ఏంది ఈ పరిస్థితి అని రైతు ఆలోచన చేస్తే మా రాష్ట్రం కానీ మన దేశం కానీ బాగుపడదు.వ్యవసాయం దండగ అనుకుంటే మాత్రం వ్యవసాయం లేకపోతే మన పుట్టిన దానికి తిండి గింజలు లేని పరిస్థితి వస్తుంది అటువంటి రైతులను ఆదుకోవాలి.
16వ తారీకు కర్నూలు జిల్లాకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారు. కాబట్టి ఒకసారి నరేంద్ర మోడీ కి కూడా ఈ యొక్క గ్రామాల రైతుల పరిస్థితి రైతులకు జరుగుతున్న అన్యాయం చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.
రైతులకు ధైర్యం కల్పిస్తూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందన్నారు.రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో హుసేనాపురం గ్రామం రైతులు మరియు ఓర్వకల్లు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఓర్వకల్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కూటమి ప్రభుత్వం.



**ఓర్వకల్లుప్రతినిధి, సెప్టెంబర్ 29, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం నాడు,పారిశ్రామిక హబ్బుగా ప్రచారం చేస్తూ హడావిడి చేస్తున్న కూటమి నాయకులకు పారిశ్రామిక కేంద్రమైన ఓర్వకల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారి కనపడదు రోడ్డు నిర్మాణం చేపట్టడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ విమర్శించారు.సోమవారంసిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల నాయకులు చంద్రబాబు నాయుడు కలిసి బురదమయమై అస్తవ్యస్తంగా మారిన రోడ్డును సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ఓర్వకల్ గ్రామం ప్రారంభం నుండి వెళ్లాలంటేనే ప్రజలు బురదలో వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని ద్విచక్ర వాహనాలలో వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వాహనాల్లో మరియు కాలినడకలో వెళ్లేవారు జారీ కింద పడుతున్నారని ఆయన తెలిపారు. పారిశ్రామిక కేంద్రంలో ఇలా ఉంటే ఇతర గ్రామాల్లో ఎలాంటి పరిస్థితి ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ఆయన విమర్శించారు. తాత్కాలిక మరమ్మత్తుల పేరుతో మట్టి చిప్స్ వేస్తున్నారని అది పరిష్కారం కాదని ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామం ప్రారంభం నుండి చివరి దాకా సిసి రోడ్ వేయాలని అలా వేయని పక్షంలో సిపిఎం పార్టీ ఉద్యమాన్ని చేపడుతుందని ఆయన హెచ్చరించాడు. ఓర్వకల్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ స్థానిక అధికారులకు అనేకసార్లు విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజలు ఏమైనా లెక్కలేని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారని ఆయన విమర్శించాడు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్థానిక అధికారులు సమన్వయం చేసుకొని తక్షణమే సిసి రోడ్ వేయాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో ఆమాలి సంఘం నాయకులు కేశాలు ఎల్లరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఏపీ ఈడబ్ల్యూ ఐ డి సి డైరెక్టర్ జి నాగముని ప్రమాణ స్వీకారం




**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 29, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** సోమవారం నాడువిజయవాడలో ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి డైరెక్టర్ జి నాగముని ప్రమాణస్వీకారానికి కుటుంబ సభ్యులు బంధువులు రాజకీయ పార్టీ నాయకులు పెరుగు పురుషోత్తం రెడ్డి, బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, ప్రభాకర్ యాదవ్, రవికుమార్, జలీల్ భాషా లక్ష్మన్న ,హుస్సేనప్ప, గోవిందు, వెంకట చలపతి జగదీష్ కుమార్ డ్రైవర్ అంజి మొదలగువారు పాల్గొని సన్మానించడం జరిగినది అదేవిధంగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభి యాన్ మెగా హెల్త్ క్యాంప్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 29)**
(మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు) కార్యక్రమము లో బాగంగా కర్నూలు సర్వజన ఆసుపత్రిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడమైనది.
ఈ కార్యక్రమానికి శ్రీమతి చరితారెడ్డి ఎమ్మెల్యే ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్త్ నారి సశక్త్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా లోని అన్ని గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక వైద్య సేవలు.మహిళల లో గుండె జబ్బులు, మధు మేహం, నోటి కాన్సర్ మరియు గర్భాశయ కాన్సర్ లను పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్స లను మరియు రెఫరల్ సేవలను అందించడం జరుగుతుంది.
మహిళలు మరియు కిషోర బాలికలలో రక్త హీనత ను గుర్తించి తగిన చికిత్సలను చేయడం.బాలికలలో రక్తహీనత ను గుర్తించి తగిన చికిత్స చేయడం.గర్భవతుల ను పరిక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవల్సిన జాగ్రత్తల ను గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం. కిశోర బాలికలలో హిమా గ్లోబిన్ పరీక్షలు చేయడం, రక్త హీనత కల వారికి చికిత్స చేయడం జరుగుతుంది. గర్భిణులకు ఎమ్ సి పి కార్డ్ లు అందజేయడం జరుగుతుంది.పిల్లల లో సికిల్ సెల్ అనీమియా గుర్తించి అవసరమైన వారికి చికిత్స చేయడం జరుగుతుంది. పిల్లలకు మరియు గర్భిణి స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అంద జేస్తారు.యుక్త వయస్సు బాలికలు మరియు మహిళల కు బహిస్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది.రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం జరుగుతుంది. ప్రత్యేక అవగాహనా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు . అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించి వివిధ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , జనరల్ సర్జరీ డాక్టర్ మాధవీలత, ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిసుధీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శాంతికళ , ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు రామాంజనేయులు డి ఐ ఓడాక్టర్ ఉమ, డి ఎస్ ఓ డాక్టర్ నాగప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కారల్ మార్క్స్ నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మించాలి సిపిఐ



**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 29, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో అదనపు కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు సి మహేష్ నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న ,ఏ .ఈశ్వర్ కారల్ మార్క్స్ నగర్ శాఖ కార్యదర్శి నాగరత్నమ్మ మరియు కాలనీ ప్రజలు అదన కమిషనర్ కలిసిన వారిలో ఉన్నారా వారు కమీషనర్ గారికి వివరిస్తూ గత 20 సంవత్సరాల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేసి దాదాపు వేయి కుటుంబాలకు పట్టాలు ఇప్పించడం జరిగినది ఒక్కొక్క కుటుంబాలకి సెంటున్నర చొప్పున ఇచ్చి వాటిలో ఇల్లు కట్టుకోవడం జరిగినది. పేదలు కట్టుకున్న చిన్న ఇళ్లలో శుభకార్యాలు జరగాలన్న ఇతర ఏ కార్యక్రమం జరగాలన్న నిన్ను చిన్నగా ఉన్నందున చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున ఈ కాలనీలో కమ్యూనిటీ హాలును నిర్మించడం ద్వారా అక్కడున్నటువంటి పేదలందరికీ ఏవైనా శుభకార్యాలు జరగాలన్న ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగపడుతుంది కమ్యూనిటీ హాలు నిర్మించడం ద్వారా పేదలకు ఆర్థికంగా ఒక దోహదపడుతుందని బయట ఫంక్షన్ హాల్ లోకి వెళ్లి శుభకార్యాలు జరుపుకోవాలని ఆర్థికంగా ఇబ్బందులు కలిగే పరిస్థితి ఉన్నది కావున ఈ కాలనీలో కమ్యూనిటీ హాల్ ని నిర్మించాలని కమ్యూనిస్టు పార్టీగా తమరికి విజ్ఞప్తి చేశారు

# వ్యాయామం తోనే వ్యాధులు దూరం

**మంచి ఆహారపు అలవాట్లు గుండెకు రక్షణ - ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జయప్రసాద్ -ప్రపంచ హృదయ దినోత్సవ సందర్భంగా అవగాహన**






**తాండూరు సెప్టెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)**
మనిషి తన జీవితంలో మంచి ఆహార పదార్థాలు తీసుకొని, సమయం కు అనుకూలంగా వ్యాయామం చేస్తే వ్యాధుల దూరం అవుతాయని తాండూరు ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జయప్రసాద్ అన్నారు. సోమవారం సెప్టెంబర్ 29 న నిర్వహించే ప్రపంచ హృదయ దినోత్సవం ను పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తాండూరు,
లయన్స్ క్లబ్ తాండూరు, పతంజలి యోగ సమితి తాండూరు,ఆర్యసమాజ్ యువజాగృతి సభ్యులు ఆధ్వర్యంలో
తాండూరు పట్టణం లో అంబేడ్కర్ చౌక్ నుండి సాయి తరుణ్ ఆసుపత్రి వరకు రన్ ఫర్ హెల్తీ హార్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు,అనంతరం సాయి తరుణ్ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తాండూరు ఐఎంఏ అధ్యక్షులు డా. జయప్రసాద్ మాట్లాడుతూరోగాల పై
అపోహలకు గురికావొద్దు అని ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలనీ అన్నా.రు ఆరోగ్యవంతమైన జీవనవిధానం అలవర్చుకోవాలి అని, ఆరోగ్యం పట్ల సొంత నిర్ణయాలు తీసుకోకుండా వైద్యుల సూచనలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు
డయాబెటిస్, బి.పి పట్ల జాగ్రత్త వహించాలి అశ్రద్ధ చేయొద్దు అని, హై బి.పి గుండె పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది కాబట్టి రక్తపోటును నియంత్రణకై సాత్విక ఆహారం,ప్రశాంతమైన జీవనశైలి అలవర్చుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు.ఆలాగే పతంజలి యోగ సమితి తాండూరు అధ్యక్షులు యోగ గురు ప్రవీణ్ మాట్లాడుతూ ..
యోగ సాధన ద్వారా ఆరోగ్యజీవన విధానం అలవడుతుంది,ప్రాణాయామం కాపాలబతి ద్వారా డయాబెటిస్,రక్తపోటును నియంత్రించికోవచ్చు,యోగ నిరంతరం సాధన చేయాలి ఆరోగ్యంగా ఉండాలి అన్నారు.
అథ్లెట్ మంకాల్ సంతోషి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై జాగ్రత్త వహించాలి అని ముఖ్యంగా మహిళలు కూడా యోగ అలాగే వాకింగ్ చేయాలి, మహిళలను క్రీడల్లో మరియు ఆరోగ్య సాధనకై అందరూ ప్రోత్సహించాలి అని అన్నారు.యువజాగృతి అధ్యక్షులు పర్యాద రామకృష్ణ మాట్లాడుతూ శారీరిక శ్రమ మరియు మానసిక ప్రశాంతతే ఆరోగ్య జీవనానికి పునాది అని, యువత వ్యసనాలకు దూరంగా క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ ఉంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సాంబురు సోమశేఖర్,బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం లయన్స్ క్లబ్ తాండూరు భాద్యులు ఆర్. శరణు బసప్ప, మంకాల్ నటరాజ్,బిబ్బెల్లి గౌరి శంకర్,ఆర్యసమాజ్ సభ్యులు మోహన్,అస్తికర్ సంతోష్ గారు,గంజిపల్లి ,గా నారాయణ,లక్ష్మణ్ చారి యోగ సమితి సభ్యులు,గా విజయకుమార్,లక్ష్మణ్,రమేష్, గోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, కృష్ణ, రాజు,రవీందర్ రెడ్డి, భాస్కర్, భీమేష్ చారి, సల్లా రవి,గ్లాన్మర్క్ వేణుమాధవ్,విశ్వనాథ్ రేడ్డి,ప్రవీణ్,విశాల్, గణేశ్,పాల్గొన్న రు

## కర్నూలు నగర అభివృద్ధిలో రవీంద్ర విద్యాసంస్థల భాగస్వామ్యం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 29)**
కర్నూలు నగర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు రవీంద్ర విద్యాసంస్థల యాజమాన్యం ముందుకు వచ్చింది. రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి. పుల్లయ్య , చైర్మన్ జి.వి.యం. మోహన్ కుమార్, సీఈఓ జి. గోపీనాథ్, వైస్ చైర్మన్ జి. వంశీధర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ ని కలిసి నగర సుందరీకరణలో మా సంస్థ తరఫున ముందుండి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమం రాష్ట్ర మంత్రి టి. జి. భరత్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా చేపట్టబడింది. ఇంతకుముందు రవీంద్ర విద్యాసంస్థల యాజమాన్యం మంత్రి కలిసి ఈ ప్రణాళిక గురించి వివరించగా, ఆయన ఈ కార్యక్రమాన్ని స్వాగతించి అభినందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో, కర్నూలు నగరాన్ని కూడా వైజాగ్ వంటి మహానగరాల సరసన నిలిపే లక్ష్యంతో పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మన కర్నూలు నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దే కృషిలో భాగస్వాములుగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. మీరు మాకు ఒక మంచి అభివృద్ధి టాస్క్ అప్పగిస్తే, దాన్ని పూర్తి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం, అని వారు అన్నారు.

## అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులందరికీ అన్ని పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 29, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం ఓర్వకల్ తాసిల్దార్ విద్యాసాగర్ ను కలిసి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు వినతిపత్రం ఇచ్చినటువంటి వారిలో రామకృష్ణతోపాటు రైతు సంఘం మండల కార్యదర్శి చంద్రబాబు నాయుడు నాయకులు ముత్తు, రమణారెడ్డి వెంకటేశ్వర్లు భాస్కర్ తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా జి రామకృష్ణ మాట్లాడుతూ పూర్వకల్లు మండలంలో పత్తి 4 ఎకరాలు ఉల్లి ఒక వెయ్యి 84 ఎకరాలు మొక్కజొన్న 5000 ఎకరాలు సాగు అయినది ఈనెల 26 ,27వ తేదీన కురిసిన వర్షాల వల్ల పంటలు నీటిలో మునిగిపోయాయని రైతులు తీవ్రంగా నష్టపోయినారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు బాగా పెరిగిపోయి దిగుబడి తగ్గి వచ్చిన పంటలకు ధరలు లేక రైతులు తీవ్రమైన ఆందోళనతో ఉన్న పరిస్థితులలో మరొకపక్క అధిక వర్షాల వల్ల పంటలు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తాసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు అన్ని రకాలుగా అండదండలు ఇస్తున్నామని చెప్పుకుంటున్నారు ఈ సంవత్సరం ఖరీఫ్ లో వేసిన పంటలు మంచి దిగుబడి వస్తుందని ఆశించారు కానీ ఆశించిన రైతులకు ఆశ నిపాతంగా అధిక వర్షాలు వచ్చి పంటలన్ని నీటి పాలు అయినాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఓర్వకల్లు మండలంలో నష్టపోయిన రైతులందరినీ నీట మునిగిన అన్ని పంటలకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తాసిల్దార్ విద్యాసాగర్ స్పందిస్తూ న్యాయమైన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు

# కాలనీల్లో మౌలిక వసతులు కల్పించండి

## నగరపాలక పీజీఆర్ఎస్కు 29 అర్జీలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 29)**
నగరంలోని తమ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు నగరపాలక అధికారులకు అర్జీలు సమర్పించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్కుమార్ రెడ్డి అర్జీలు స్వీకరించారు. వివిధ విభాగాలకు సంబంధించి పీజీఆర్ఎస్కి 26 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి, ఇన్ఛార్జి ఎస్ఈ శేషసాయి, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిసిపి వెంకటరమణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**




శ్రీరామ్నగర్, మద్దూర్నగర్ ప్రాంతాల్లో మాన్హోల్స్పై మూతలు పెట్టాలని స్థానికులు ఆర్. నరసింహులు ఫిర్యాదు చేశారు.
కార్మూర్ష్నగర్, జనార్ధన్రావు నగర ప్రాంతాల్లో ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని సిపిఐ ప్రతినిధులు డి. నల్లన్న, రామకృష్ణ, శ్రీనివాసరావు విన్నవించారు.
35వ వార్డు శివప్పనగర్ నందు సీసీ రహదారి నిర్మించాలని స్థానికులు టి. మధన్, రజిని, రాముడు కోరారు.
19వ వార్డు సరస్వతినగర్ నందు ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు తొలగించాలని స్థానికులు బి. ఆనందరావు ఫిర్యాదు చేశారు.
34వ వార్డు మహావీర్ కాలనీ పార్కు అభివృద్ధి చేయాలని స్థానికులు నారాయణరెడ్డి, జంబులయ్య అర్జీ ఇచ్చారు.
స్టాంటన్పురం శ్రీనివాసకాలనీ నందు తమ కాలనీ రహదారిపై అనధికార లేఅవుట్ వేసి, గ్రావెల్ ఎత్తు తగ్గించి రహదారిపై వెళ్లడానికి ఇబ్బందిగా మారిందని, రహదారి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు రియాజ్, అమీర్, రాముడు, దాదావలి, భాస్కర్రెడ్డి ఫిర్యాదు చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టివేత.





**గుత్తి సెప్టెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు లిమిట్స్ కాసేపల్లి టోల్ ప్లాజా వద్ద సోమవారం సాయంత్రం ఐదు గంటలకు అందిన సమాచారం మేరకు పార్వతి పురం నుండి హిందూపురం కు తరలిస్తున్న భారీ కంటైనర్ ను బిజెపి నాయకులు మరియు తెగదొడ్డి తిమ్మారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, నారాయణ రెడ్డి,మరియు హిందూ అనుబంధ సంస్థల నాయకులు కలిసి కాసేపల్లి టోల్ ప్లాజా వద్దకు వచ్చిన కంటైనర్ నిలిపి తనిఖీ చేయగా అందులో దాదాపు 50 గోవులు ఉన్నట్టు గుర్తించారు అనంతరం పెద్దవడుగూరు సిఐ కి సమాచారం తెలియజేశారు. సీఐ ఆంజనేయులు వెంటనే స్పందించి కంటైనర్ అదుపులో తీసుకొని కేసు నమోదు చేస్తామని తెలియజేశారు.

# గరుడ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం 08,వ రోజు గరుడ సేవలో కైంకర్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి పట్టణ పురవీధుల గుండా గరుడ వాహనంపై ఊరేగి, భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు, భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, అర్చకులు బిర్నంది నర్సింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఎనిమిదవరోజు దసరా మహోత్సవాలు

## మహాగౌరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబికాదేవి



**శ్రీశైల ం సెప్టెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్):**
శ్రీశైలంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి ఎనిమిదవరోజులో భాగంగా నేడు మహాగౌరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి ఆలయ ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై మహాగౌరీ అలంకారంలో ఉన్న అమ్మవారికి పలురకాల పూలతో అలంకరించి బిల్వాదళాలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు,వేదపండితులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ సుగంధ ద్రవ్యాలతో ధూపదీప నైవేద్యాలతో పూజించి మంగళ హారతులిచ్చారు శ్రీభ్రమరాంబికాదేవి మహాగౌరీ అలంకారంలో అలానే శ్రీమల్లికార్జునస్వామి అమ్మవారు నందివహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులిచ్చరు అకాల వర్షం కారణంగా శ్రీస్వామి అమ్మవారి గ్రామోత్సవం దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు నిలుపుదల చేసినట్లు ప్రకటించారు గ్రామస్వం నిలుపుదల కావడంతో ఆలయంలోనే అనంతరం వైభవంగా సంప్రదాయ నృత్యం నాట్యల ప్రదర్శించారు ఈ పూజా కైంకర్యాల కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు అధికారుల,పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.......

# నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్యలకు ఘనంగా సన్మానం చేసిన

## పాములపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్





**పాములపాడు సెప్టెంబర్ 29 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండల బిసి సెల్ అధ్యక్షుడిగా వేంపెంట గ్రామానికి చెందిన కంభం.మోహన్ గౌడ్ ను ఎంపిక చేసినందుకు ఆయన, గ్రామ నాయకులతో కలిసి నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్- మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య, మరియు మండల కన్వీనర్- జి.రవీంద్రారెడ్డి లకు శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాములపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన కంభం.మోహన్ గౌడ్ మాట్లాడుతూ మొదటినుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి చేసినందుకు నాకు ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఐటీ %డ% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నందికొట్కూరు నియోజవర్గం ఇంచార్జ్ గౌరు.వెంకట్ రెడ్డి, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి లకు, పాములపాడు మండల నాయకులకు, వేంపెంట గ్రామ నాయకులకు, గ్రామ ప్రజలకు తెలుగుదేశం పార్టీ పాములపాడు మండల నూతన బీసీ సెల్ అధ్యక్షుడు-కంభం.మోహన్ గౌడ్ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, పాములపాడు మండలం నాయకులు హరినాథ రెడ్డి, వేంపెంట గ్రామ నాయకులు సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు-విక్రమ్ గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు- సోముల నాయక్, ఆదిరెడ్డి, లేనిన్ బాబు, ధర్మావరం.మల్లేష్, శంకరాములు నాయక్, గంటా.మధు సుధాకర్, చాకలి.వెంకటసుబ్బయ్య, చిన్న దర్గయ్య, జనార్ధన్ నాయక్, నాగరాజు, రామసుబ్బయ్య, ఇస్కాల లింగస్వామి, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మహానంది ఉచిత క్యూ లైన్ల మార్గంలో నాగుపాము

## - భక్తులకు తప్పిన పెను ప్రమాదం -

## భయాందోళనలో భక్తులు



**మహానంది, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది దేవస్థానంలో సోమవారం భక్తులకు పెద్ద ప్రమాదం తప్పింది. ఉచిత దర్శనం ద్వారా వెళ్లే క్యూలైన్ల మార్గంలో నాగుపాము ప్రత్యక్షం కావడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. పామును చూసిన భక్తులు పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న ఆలయ సిబ్బంది వెంటనే స్నేక్ క్యాచర్ మోహన్‌కు సమాచారం అందించగా ఆయన ఆలయానికి చేరుకుని నాగుపామును పట్టుకున్నారు. సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలేశారు.

# శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దాం

## రూ. 12 కోట్ల రూపాయలతో రోడ్లు వీధిలైట్ల త్రాగునీటి పనులకు భూమి

## పుట్టపర్తిని దేశంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం -పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి







**శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
పుట్టపర్తి కేంద్రంగా ప్రపంచ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందంటే బాబా చూపిన మార్గమేననిపుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.బాబా తన ఆధ్యాత్మికత బోధనలతో ప్రపంచ మానవాళికి సత్యధర్మ శాంతి ప్రేమలను తెలియజేశారన్నారు. సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో బాబా జయంతి వేడుకలకు పలు ప్రముఖులు విఐపి లు వివిఐపీలు దేశ విదేశీ భక్తులు రానున్న తరుణంలో ముమ్మరంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సత్య సాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రష్టి ఆర్జె రత్నాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు.

### రాష్ట్ర పండుగగా బాబా జయంతి వేడుకలు

ప్రభుత్వం బాబా జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రకటించిన సందర్భంగా పుట్టపర్తిలో 12 కోట్లతో విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేశ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో సత్య సాయి బాబా శత జయంతి వేడుకలకు తరలివచ్చే సత్యసాయి భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని పల్లె సింధూర రెడ్డి, అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా వెస్ట్ గేట్ నుంచి వడ్డీ వంక వరకు 1.40 లక్షలతో రోడ్డు మరమ్మతు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి నాలుగు లైన్ల రోడ్డు మరమ్మత్తు పనులకు రెండు కోట్ల రూపాయలతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.పుట్టపర్తి ఎమ్మార్వో ఆఫీస్ నుంచి హాస్పటల్ వరకు 1.70 కోట్లతో రోడ్డు మరమ్మత్తులు. బ్రాహ్మణపల్లి రోడ్డుకు 1.67 కోట్లతో మరమ్మత్తుల పనులకు శ్రీకారం చుట్టారు.పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు సిసి రోడ్లు నిర్మాణాలకు రూ. 1.40 కోట్లతో భూమి పూజ త్రాగునీటి సమస్య నివారణకై నాలుగు లక్షల రూపాయలతో నూతన బోర్ పురవీధుల్లో ఎక్కడే గాని వీధిలైట్ల సమస్య తలెత్తకూడదని రూ. 3.33 లక్షలతో నూతన వీధిలైట్లు చిత్రావతి బ్రిడ్జి నుంచి సాయి నగర్ ఎస్ టి పి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రూ. 8 లక్షల రూపాయలతో భూమి పూజ వంటి అభివృద్ధి పనులకు టెంకాయ కొట్టి ప్రారంభించారు. పట్టణంలో ఎక్కడా చెత్త కనిపించకుండా పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.శత జయంతి ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లను పర్యవేక్షించడానికి త్వరలోనే ఒక మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించబోతున్నట్లు పల్లె సింధూర తెలిపారు. ఈ బృహత్తర వేడుకలను దిగ్విజయం చేయడానికి అన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. పుట్టపర్తిని దేశంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తామని, అభివృద్ధి కొరకు అధికారులు ప్రజలు పుర ప్రముఖులు రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేయాలని, అప్పుడే పుట్టపర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి వీలు పడుతుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రష్టి ఆర్ జె రత్నాకర్, జిల్లా కార్యదర్శి సాంకోట ఆదినారాయణ, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, మాజీ చైర్మన్లు బీసీ గంగన్న, బెస్త చలపతి, 20వ వార్డు కౌన్సిలర్ రత్నప్ప, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, డి ఈ నరసింహామూర్తి, ప్రముఖులు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 7న విజయవాడలో ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి





## - ఫ్యాప్టో కర్నూలు జిల్లా

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 29)**
రాష్ట్రంలోని ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా అక్టోబర్ 7వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ నందు వేలాది మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులు కాకి ప్రకాష్ రావు కర్నూలు జిల్లాలోని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు విజయవాడలో చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయుటకు సన్నాహక సమావేశం కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఆర్ సేవా లాల్ నాయక్ అధ్యక్షతన ఎస్టియు భవన్ నందు జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఫ్యాప్టో రాష్ట్ర కో చైర్మన్ మరియు కర్నూలు జిల్లా పరిశీలకులుకాకి ప్రకాష్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి తప్పించడం, అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సి, మధ్యంతర భృతి మంజూరు, సి.పి.ఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానం, ఆర్థిక బకాయిల చెల్లింపు, పెన్షనర్లకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తయినా ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని తెలిపారు. ఉద్యోగులకు స్నేహ పూరిత ప్రభుత్వం అని చెబుతూనే రాష్ట్రంలోని 12 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించిన పరిస్థితి కానీ, చర్చించిన పరిస్థితి కానీ లేదన్నారు. ప్రభుత్వ పథకాలను, నిర్ణయాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారం, సంక్షేమం మాత్రం ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన దాదాపు 30 వేల కోట్ల ఆర్థిక బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరినప్పటికీ ఇంతవరకు స్పందన లేదన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు మెరుగైన పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఇంతవరకు చర్చించిన పరిస్థితి లేదన్నారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకు సంబంధించిన దస్త్రం ఆర్థిక శాఖలో గత నాలుగు సంవత్సరాలుగా మూలుగుతుందన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించవలసిన గ్రాట్యూటీ, కమ్యూటేషన్, ఈ.ఎల్ ఎన్కాష్మెంట్, అంత్యక్రియల ఖర్చులు తదితర పెన్షన్ సౌలభ్యాలను కూడా చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందన్నారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలన్న డిమాండ్ చేయవలసిన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ప్రతి సంవత్సరము 180 కోట్ల రూపాయలు హెల్త్ కార్డుల అమలు కొరకు చెల్లిస్తున్నప్పటికీ హెల్త్ కార్డు పై వైద్యానికి ఏ హాస్పిటల్లో అంగీకరించడం లేదన్నారు. ప్లస్ టు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. వెంటనే ప్లస్ టూ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పురపాలక ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యము, అర్బన్ ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. గురుకుల, ఆదర్శ,1998,2008 డీఎస్సీ ఎంటీఎస్ టీచర్ల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ కనీస వేతన స్కేల్ కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వెంటనే ఎంటీఎస్ ను అమలు చేయాలని కోరారు.
ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సేవా లాల్ నాయక్ మాట్లాడుతూ కారుణ్య నియామకాలలో జాప్యం వలన మరణించిన ఉద్యోగుల వారసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతర్ జిల్లా బదిలీలలో స్పౌజ్ క్యాటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ బదిలీ అవకాశం కల్పించాలని కోరారు. ఏకీకృత సర్వీస్ రూల్స్, జేఎల్ పదోన్నతుల సమస్యపై ప్రభుత్వం చిత్తశుద్ధి కనపరచకపోవడంతో మూడు దశాబ్దాలుగా కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ సంఘాలతో విద్యా రంగ, ఆర్థిక సమస్యలపై చర్చించి పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో సెక్రటరీ జనరల్ భాస్కర్ మాట్లాడుతూ గతం లో కర్నూలు జిల్లా ఫ్యాప్టో ఇచ్చిన లేఖ పై స్పందించిన కడప ఆర్ జె డి శామ్యూల్ కి ధన్యవాదములు తెలిపారు.అలాగే కర్నూలు జిల్లా విద్యాధికారి జిల్లా లోని విద్యా శాఖ సమస్య ల పై ఫ్యాప్టో సభ్య సంఘాల తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని అదే విషయం ను నేడు లేఖ ద్వారా జిల్లా విద్యాధికారి కి లేఖ ద్వారా తెలియ చేయడం జరిగింది అని చెప్పారు.

# మంచి ఆహారంతోనే హృదయానికి ఆరోగ్యం

## ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవం -కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ సుభాష్ చంద్రబోస్










**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచ హృదయ దినోత్సవం ను పురస్కరించుకొని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎల్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిఇంటెండెంట్ ఆచారి డాక్టర్ బెనెడిక్ట్ హాజరై వైద్య విద్యార్థులు నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విపరీతమైన మానసిక ఒత్తిడి, మధుమేహం,ధూమపానం, అధిక బరువు, సమతుల్యత లేని ఆహారం, జంక్ ఫుడ్స్, కనీస వ్యాయామం లేకపోవడం, డిప్రెషన్ లాంటివి హృదయం ఆరోగ్యం పై అత్యంత ప్రభావం చూపి హార్ట్ స్ట్రోక్స్ కు కారణమవుతున్నాయని, ప్రతిరోజు గంటసేపు వ్యాయామం చేయడం, యోగ, ధ్యానం, మంచి ఆలోచనలు కలిగి ఉండడం, బరువును అదుపులో ఉంచుకోవడం, కాయగూరలు ఆకుకూరలు ప్రోటీన్లు ఉండే ఆహారం తీసుకోవడం, మంచి మానవ సంబంధాలు కలిగి ఉండడం చేస్తే హృదయ రోగాలను దూరం చేస్తాయని తెలిపారు. తర్వాత అతిధులు లాంఛనంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించగా సమాజంలో అందరికీ అర్థమయ్యే విధంగా స్లోగన్లతో, ప్లకార్డులతో మెడికల్ కళాశాల నుంచి ప్రారంభించి సప్తగిరి సర్కిల్ వరకు తిరిగి మెడికల్ కళాశాలకు ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్టు డాక్టర్ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ గణేష్, వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ షారోన్ సోనియా,డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ తెలుగు మధు, డాక్టర్ శంకర్,డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత, హెచ్ ఓ డి లు డాక్టర్ భీమసేన చారి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ వేముల శ్రీనివాసులు, డాక్టర్ ఆత్మరామ్, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ శాంతి రెడ్డి, డాక్టర్ శివ శంకర్ నాయక్, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ రవితేజ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, హెల్త్ ఎడ్యుకేటర్ రామన్న తదితరులు పాల్గొన్నారు.

# మితాహారం, క్రమం తప్పని వ్యాయామం,గుండెకు రక్షణ కల్పిస్తుంది

## : నంద్యాల జిల్లాఎస్పీ సునీల్ షెరాన్ -ఇండస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజా అవగాహన ర్యాలీ.

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** సోమవారం ప్రపంచ గుండె దినోత్సవ సందర్భంగా ఇండస్ హార్ట్ ఆసుపత్రి, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో "గుండ రక్షణ కోసం నడక" ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు.నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని నడక ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మితాహారం, తగినంత వ్యాయామం, పొగ తాగడం వంటి ఇతరులవాట్లకు దూరంగా ఉండటం ద్వారా గుండెను పది కాలాలపాటు పదిలంగా రక్షించుకోవచ్చు అని అన్నారు.



ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ ప్రజల అవగాహన కోసం ఐఎంఏ ఆధ్వర్యంలో వివిధ రకాల వ్యాధుల పట్ల తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి ర్యాలీలు,సదస్సులు ఆయా జబ్బుల ప్రత్యేక రోజులలో నిర్వహిస్తూ ఉన్నామన్నారు.ఇండస్ ఆసుపత్రి గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ జహంగీర్,డాక్టర్ మురళీకృష్ణ,గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కోటి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థూలకాయం రాకుండా చూసుకోవడం ద్వారా, షుగరు బీపీ వంటి జబ్బులు ఉన్నవారు సరైన చికిత్స తీసుకుంటూ నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా, నిత్యం క్రమం తప్పకుండా నడక తదితర వ్యాయామాలు చేయడం ద్వారా, పొగాకు దూరంగా ఉండటం ద్వారా గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు అన్నారు. ఛాతీ లో నొప్పి, ఒళ్లంతా చెమటలు పట్టడం,ఛాతీ నొప్పి భుజానికి, వెనుకకు, దవడకు పాకినట్లు ఉండడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు అజాగ్రత్త చేయరాదన్నారు. ఎటువంటి శ్రమ, మెట్లు ఎక్కడం, ఎక్కువ దూరం నడవడం లాంటివి చేయకుండా వెంటనే ఈసీజీ తీసి ఇతర పరీక్షలు చేసి అది గుండె పోటా కాదా అని నిర్ధారణ చేసే ఆసుపత్రుల దగ్గరికి వెళ్లడం ఎంతో అవసరం అన్నారు. గుండెపోటు వచ్చిన సమయంలో మొదటి గంట చాలా కీలకమన్నారు. ఆ సమయంలో సరైన చికిత్స చేస్తే ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చు అన్నారు. ఒకసారి గుండెపోటు వచ్చిన వారు యాంజియోగ్రామ్ పరీక్ష చేయించుకుని గుండె రక్తనాళాలు మూసుకుపోయి ఉన్నాయా లేదా చూసుకుని అవసరం అయితే యాంజియో ప్లాస్టి, లేదా ఎక్కువ నాళాలు మూసుకుపోతే బైపాస్ ఆపరేషన్ చేయించుకోవలసి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవలో ఈ చికిత్సలను పొందుపరిచారని అన్నారు.ఇండస్ ఆసుపత్రి నుండి ప్రారంభమైన "గుండె రక్షణ కోసం నడక " ర్యాలీ సంజీవనగర్ గేట్ వరకు కొనసాగింది. పెద్ద ఎత్తున వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది గుండె రక్షణకు సంబంధించిన స్లోగన్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ జావలి ఆల్ఫోన్స్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, టూ టౌన్ సిఐ అస్రార్ భాష, వన్ టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ హరినాథ రెడ్డి, డాక్టర్ విజయబాబు, డాక్టర్ వివేకానంద రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ శ్రావణి, డాక్టర్ షర్మిల, డాక్టర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహకారం నిరంతరం కొనసాగిస్తాం: డాక్టర్ రవి కృష్ణ

### దివ్యాంగులకు ఉచిత నెలవారి మందుల పంపిణీ.

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నిర్వహణలో సోమవారం సంఘం కార్యాలయంలో ప్రపంచ గుండె దినోత్సవం పురస్కరించుకుని, 20 మంది దివ్యాంగులకు లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్ సౌజన్యంతో పదిహేను వేల రూపాయల విలువచేసే నెల వారి మందుల పంపిణీ చేశారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య పాల్గొని మాట్లాడుతూ దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే దివ్యాంగులకు నెలవారి మందుల పంపిణీ నిరంతరం కొనసాగిస్తామన్నారు. మందులు కొనుగోలు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఒక నెల మందులు ఉచితంగా అందిస్తున్న రవి ప్రకాష్ కు ధన్యవాదాలు తెలిపి శాలువా, జ్ఞాపికతో సత్కరించారు.దాత రవి ప్రకాష్ మాట్లాడుతూ దివ్యాంగులకు సేవలు అందించడం వ్యక్తిగత సామాజిక బాధ్యతగా భావించి సహకరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, కార్యాలయ కార్యదర్శులు మధు,వెంకటేశ్వర్లు, సూర్య, దివ్యాంగ లబ్ధిదారులు వారికి తోడుగా వచ్చిన వారు పాల్గొన్నారు.




## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 76 ఫిర్యాదులు

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

### జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఫిర్యాదిదారుల నుంచి 76 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.




**ఫిర్యాదులలో కొన్ని:** 1.మా ఇంటికి రస్తా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ, బెదిరిస్తూ దాడులు చేస్తున్నాడని, మేము కోర్టు నుండి రాస్తా మాదేనని జడ్జిమెంట్ కాగితాలు ఉన్నా కూడా ఇబ్బంది పెడుతున్నాడని మాకు న్యాయం చేయండని చాగలమర్రి మండలం మద్దూరు గ్రామానికి చెందిన చిన్న పుల్లయ్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. 2.మా నాన్నగారు 2000 సంవత్సరంలో 1.20 సెంట్లు స్థలం కొన్నారు.మా అనుభవంలోని పొలంని సాగు చేసుకోవడానికి వెళ్తుంటే వడ్డే .వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు అనువారు దౌర్జన్యంగా పొలంలోకి వెళ్లకుండా అడ్డుపడుతున్నారని మాకు న్యాయం చేయండని డోన్ మండలం కొత్తచెరువు గ్రామానికి చెందిన రామకృష్ణ రాజేశ్వరి, మహాలక్ష్మి అనువారు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. 3.మాకు ఆళ్లగడ్డ తాలూక దేవరాయపురం గ్రామం నందు 2.60 సెంట్లు భూమి కలదు. సదరు కులమునకు నీళ్లు రాకుండా పంట కాలువను చేయనీయకుండా బెజవాడ సుబ్బారావు మరికొందరు అడ్డుపడుతూ దౌర్జన్యాలు చేస్తున్నారని నాకు న్యాయం చేయండని నంద్యాలకు చెందిన లక్ష్మీ చౌడేశ్వరి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

## వన్య ప్రాణుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత :- అటవీ అధికారులు

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 29, రిపబ్లిక్ న్యూస్ -** అడవి పై ఆధారపడి జీవించే ప్రతీ ఒక్కరూ అడవులు,వన్యప్రాణులను సంరక్షించను బాధ్యతగా తీసుకోవాలని బండి ఆత్మకూరు రేంజర్ నాసిర్ ఝా తెలిపారు. సోమవారం నారపరెడ్డి కుంట గూడెంలో గిరిజనులకు సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.అడవిలోనికి కొత్త వ్యక్తులు ప్రవేశించిన, ఎవరైనా వేటగాళ్లు, కలప స్మగ్లర్లు ప్రవేశిస్తే అటవి శాఖ సూచించిన ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.అడవిని సంరక్షించాల్సిన బాధ్యత ఆదివాసి బిడ్డలైన మీ పైన కూడా ఉందని చెప్పారు. చెంచులో వ్యవసాయం వైపు మళ్లీ స్వయం ఉపాధి పనులను నేర్చుకొని మెరుగైన జీవితాన్ని ప్రారంభించాలని కోరారు.పిల్లలకు ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. చుట్టూ పండ్ల తోటలు పెంపకం ప్రారంభించడం జరిగిందని ఆ చెట్లను సంరక్షించుకొని త్వరలోనే ఫలసాయం పొందేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. అటవీ శాఖ నుండి మా వంతు సహాయం అందిస్తామని రేంజర్ తెలిపారు. అడవిలోనికి ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే అటవీశాఖ సూచించిన ఫోన్ నెంబర్లకు గాని బేస్ క్యాంపు గాని సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ కాసిం నాయక్ , ప్రొటెక్షన్ వాచర్లు గిరిజనులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతి దేవిగా ఉమాదేవి అమ్మవారు

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్):-** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఈ క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఓంకార క్షేత్రానికి తరలివచ్చి స్వామి,అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు సోమవారం ఉమాదేవి అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు చక్రపాణి, మృగపాణిలు అమ్మవారిని శ్రీ సరస్వతి దేవిగా అలంకరణ చేశారు. అనంతరం రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పూజ కార్యక్రమ దాతలు, అల్లే చెన్నారెడ్డి, భక్తులు, పాల్గొని స్వామి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు వసతి సదుపాయాలు కల్పించారు. భక్తుల పూజల అనంతరం కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి చేరుకొని అక్కడ స్వామి, అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.






# మత్తు పదార్థాల నియంత్రణపై గట్టి నిఘా ఉండాలి

### మహిళ రక్షణకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి

### ఐడి లిక్కర్ ఫ్రీగా జిల్లాను తీర్చిదిద్దాం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు29,(రిపబ్లిక్ న్యూస్):** మత్తు పదార్థాల నియంత్రణపై గట్టి నిఘా ఉంచి వాటి నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై "డ్రగ్స్ వద్దు బ్రో" అనే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ.... జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై గట్టి నిఘా ఉంచి జిల్లాను మత్తు పదార్థాల లేని జిల్లాగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పది, ఇంటర్మీడియట్, డిగ్రీ తప్పిపోయిన విద్యార్థులపై పక్కగా దృష్టి సారించాలన్నారు. అందుకు గాను ప్రభుత్వం జిల్లాలో మత్తు పదార్థాల లభ్యత ఏమైనా ఉందా ? మహిళల పట్ల పోలీసులు ఏ విధంగా స్పందిస్తున్నారు ? తదితర అంశాలపై పబ్లిక్ పర్సెప్షన్ ఆధారంగా ఫీడ్ బ్యాక్ తీసుకొని జిల్లాకు ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతోందన్నారు. పబ్లిక్ పర్సెప్షన్ ను




ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నర్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందన్నారు. అందుకు ప్రజలకు ఉత్తమ సేవలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాల నివారణ కోసం పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు బోధిస్తూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలల్లో, ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ప్రతి నెలలో సమావేశాలు నిర్వహించేలా చూడాలన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నుండి విముక్తి పొందడం కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డిఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా గృహిణులు ఇంటి ముందు కళ్ళాపి కోసం ఉపయోగించే సౌభాగ్య పౌడర్ ప్రజలకు అందుబాటులో లేకుండా చూడాలన్నారు. జిల్లాలో అత్యధికంగా శైవ క్షేత్రాలు ఉన్న నేపథ్యంలో అక్కడే నివాసం ఏర్పాటు చేసుకున్న సాధువులపై నిఘా ఉంచాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా అంతర పంటలు మద్యలో గంజా పంట వేయకుండా చూడాలని హార్టికల్చర్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాను ఐడి (ఇల్లీసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్)ఫ్రీగా జిల్లాను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అదే విధంగా పోలీసు సహకారంతో భవిష్యత్తులో మళ్లీ మద్యం ఉత్పాదకత ఉండకుండా కృషి చేయాలన్నారు.నంద్యాల ఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్ మాట్లాడుతూ....2025వ సంవత్సరంలో ఇప్పటి వరకు 11 కేసులు నమోదు అవ్వడంతో పాటు సుమారు 17 కిలోలు సీజ్ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా పాఠశాలల వంద మీటర్ల పరిధిలో నో స్మోకింగ్ జోన్ గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యా సంస్థలో ఈగల్, శక్తి టీమ్స్ ఏర్పాటు చేసి వాటి ద్వారా యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. మత్తు పదార్థాల నివారణ కోసం 1972 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఔషధ దుకాణాలు ప్రిస్క్రిప్షన్ లేకుండా పెయిన్ కిల్లర్స్ విక్రయించకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కు నివేదించారు.

ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ మత్తు పదార్థాల వినియోగిస్తే, సరఫరా చేస్తే అందుకు అమలు చేసే శిక్షలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం మత్తు పదార్థాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్స్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత తప్పనిసరి

### పిజిఆర్ఎస్‌కు 263 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** :ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే అర్జీల పరిష్కారంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న అంశాలను కూలంకషంగా పరిశీలించి, సరైన రీతిలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. జిల్లాలో గత ఏడాది జూన్ 15 నుండి ఇప్పటి వరకు మొత్తం 43,143 అర్జీలు స్వీకరించబడ్డాయని, అందులో సరైన రీతిలో ఎండార్స్ చేయకపోవడం వల్ల 471 దరఖాస్తులు రీ%-%ఓపెన్ అయ్యాయని తెలిపారు. ప్రతి అధికారి రీ%-%ఓపెన్ అయిన దరఖాస్తులపై పూర్తి దృష్టి సారించి పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.




ప్రస్తుతం నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన 1,926 దరఖాస్తులు ఉన్నాయని, అందులో రెవెన్యూ %-% 1,038, సర్వే %-% 394, పోలీస్ %-% 130 తదితర శాఖల్లో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఆడిట్‌లో లోపాలు గుర్తించిన ఫిర్యాదులను తప్పనిసరిగా రీ%-%ఓపెన్ చేసి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజా సమస్యల పరిష్కారంపై ఫీడ్బ్యాక్ సేకరణలో డోన్ రూరల్, గడివేముల, గోస్పాడు, జూపాడుబంగ్లా, మిడుతూరు, సంజామల, రుద్రవరం, పాములపాడు, వెలుగోడు తదితర 15 మండలాలు గత రెండు వారాలుగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఫీడ్బ్యాక్ సేకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తహసీల్దారులను ఆదేశించారు.పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలుబండి ఆత్మకూరు మండలం, బోజనం గ్రామానికి చెందిన సి. కుమారి %-% సర్వే నెం.244/ఎలో 1.5 ఎకరాల భూమిని 1983 నుండి సాగు చేసుకుంటున్నా, ఆన్‌లైన్ రికార్డుల్లో అది ప్రభుత్వ భూమిగా చూపుతుందని, దానిని పట్టా భూమిగా మార్చాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. నంద్యాల పట్టణానికి చెందిన వి. దివిజ శ్రీనివాస నగర్‌లోని టిటిడి కళ్యాణ మండపం వద్ద అధిక వర్షాల వల్ల డ్రైనేజ్ గోడ కూలిపోవడంతో నీరు రోడ్లపైకి పొంగిపోతోందని, దీని వలన అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారునంద్యాలకు చెందిన షేక్ ఇస్మాయిల్ తాను ఇంతవరకు సొంత ఇల్లు లేకపోవడంతో ప్రభుత్వం తనకు ఇంటి స్థలం కేటాయించాలని అర్జీ సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం 263 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు దరఖాస్తులు సమర్పించారు. అన్ని అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# జిఎస్టి యాప్‌లో రిజిస్ట్రేషన్ తక్షణమే పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

**లినంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** జీఎస్టీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుగా జీఎస్టి యాప్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం ఆయన మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జీఎస్టీ రేట్లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సందర్శించిన ఇళ్ల వివరాలు, ఫోటోలను యాప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు సమావేశాలు నిర్వహించి పక్కా ప్రణాళిక రూపొందించుకుని అవగాహన కార్యక్రమాలను అమలు చేయాలని ఆయన సూచించారు. ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభమైన శాఖల వారీ షెడ్యూల్‌ను వచ్చే నెల 19వ తేదీ వరకు కొనసాగించాలని పేర్కొన్నారు. మొదటి వారం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 1 వరకు మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్థాయిలో ఆర్పీలు, ఏపిఎంలు, సిసిలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. రెండవ వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని, పరిశ్రమలు, చేనేత శాఖలు వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు. మూడవ వారం అక్టోబర్ 9 నుండి 15 వరకు మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా ప్రచారం చేయడంతో పాటు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల పరిధిలో జీఎస్టీ 2.0పై అవగాహన మేళాలను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. నాలుగవ వారం అక్టోబర్ 16 నుండి 19 వరకు టూరిజం, రవాణా, విద్యుత్ శాఖలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు.అనంతరం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ ద్వారా వినియోగదారులకు లభించే ప్రయోజనాలను వివరించే కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే జిల్లా వాటర్ బులెటిన్ కూడా ఆవిష్కరించారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం

**అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్ లో చర్యలు తప్పవు**

**గత వైయస్సార్ సీపీ పాలనలో విద్య, వైద్యంకు పెద్దపీట**

**నేడు కుట్రలకు కేరాఫ్ గా కూటమి ప్రభుత్వం**

**వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**డిజిటల్ బుక్‌తో కార్యకర్తలకు భరోసా**

**నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్, పరిశీలకులు యల్.ఎం.మోహన్ రెడ్డి**



**అనంతపురం(శింగనమల),సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వైయస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో 'వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్'ను జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్, నియోజకవర్గ పరిశీలకులు ఎల్.ఎం. మోహన్‌రెడ్డి, నేతలు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు.

**అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ...**

అన్యాయాలపై ప్రశ్నించినందుకు కేసులు పెట్టినా భయపడాల్సిన అవసరం లేదన్నారు. వెంటనే డిజిటల్ బుక్‌లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. నమోదు చేసిన సమస్యలు నేరుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి వెళ్తాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరిని చట్టం ముందు నిలుపుతాం. మన ప్రభుత్వం విద్య, వైద్యానికి కేరాఫ్ అయితే కుట్రలకు కేరాఫ్ గా కూటమి ప్రభుత్వం నిలుస్తోంది. కూటమి అరాచక పాలనను సమిష్టిగా ప్రజల్లోకి తీసుకెళ్తూ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు.

**డా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూ...**

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు లేదన్నారు. చంద్రబాబు చెంత చేరి నందమూరి తారకరామారావుకు చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని చెప్పారు. ఆయన అడుగుజాడల్లోనే జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేశారని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

**ఎల్.ఎం. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ...**

కూటమి నాయకులు అధికార దుర్వినియోగం చేస్తూ కార్యకర్తలపై దౌర్జన్యాలు చేస్తున్నారని అన్నారు. కానీ వారికి బుద్ధి చెప్పే రోజు దూరంలో లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అందించిన డిజిటల్ బుక్ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అందులో రిజిస్టర్ కావాలని పిలుపునిచ్చారు.

## మెగా డీఎస్సీ అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ అభినందనలు






**అనంతపురం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం 2025 సంవత్సరంలో నిర్వహించిన మెగా డీఎస్సీ నందు ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అభినందనలు తెలిపారు. స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ పొంది డీఎస్సీలో అర్హత సాధించి ఉద్యోగం నియామక పత్రాన్ని తీసుకున్న అభ్యర్థులను సోమవారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ బి.సి.స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేసి, శాలువ, డైరీ తో సత్కరించారు. ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ నందు శిక్షణ తీసుకున్న వారిలో 14 మంది ఉద్యోగాలను సాధించడం జరిగింది. 1. జ్వాలాపురం అలేఖ్య (స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్), 2. పి. జ్యోతి (స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్), 3. వడ్డే ధనుంజయ (స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్), 4. సాకే పరప్రసాద్ (TGT) తో పాటు మిగతా 10 మందికి ఉద్యోగాలకు అర్హత సాధించారని ఆంధ్ర ప్రదేశ్ బి.సి.స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి స్టడీ సర్కిల్ సిబ్బంది కోర్స్ కో ఆర్డినేటర్ పి.రవీంద్ర, అకౌంటెంట్ బి. వెంకటసుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ జయ ప్రకాష్ లైబ్రేరియన్ బి. శ్రీనివాసులు, అటెండర్స్ గోపాల్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు,

**జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) అమలు,**

**గూగుల్ మీట్ లో జిల్లా కలెక్టర్ జిల్లాఎన్నికల అధికారి రాహుల్ రాజ్**





**సెప్టెంబర్ 29మెదక్ ( రిపబ్లిక్ న్యూస్**స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం అధికారులకు గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, జిల్లాలో ఎంపీటీసీ (190), జడ్పిటిసి(21) స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ఆర్వోలు (26)లకు శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపీటీసీ(190) ఎన్నికల కోసం 91మంది ఆర్వోలను,91 మంది విఆర్వో లకు శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపిటిసి ,జడ్పిటిసి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసి ,(1052), ప్రభుత్వ గెజిట్ ప్రకారం రెండు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.(492)గ్రామపంచాయతీలకు,(4220) పంచాయతీ వార్డులకు, సంబంధించిన సర్పంచ్ ఎన్నికలు జిల్లాలో మూడు దఫాలుగా నిర్వహించనున్నట్లు అందుకోసం (138) మంది ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు (138) మందిని నియమించి, పోలింగ్ కేంద్రాలు (4220) ద్వారా ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల నియమావళి అనుసరించి జిల్లా స్థాయి అధికారులు అందరిని నోడల్ అధికారులుగా నియమించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయడం జరుగుతుందని అధికారులకు సూచించారు. ఈ గూగుల్ మీట్ లోజిల్లా అధికారులు పాల్గొన్నారు

## మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరుతో చౌడేపల్లిలో సంబరాలు



**చౌడేపల్లి సెప్టెంబరు 29 రిపబ్లిక్ న్యూస్** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడంతో చౌడేపల్లిలో సంబరాలు చేసుకున్నారు స్థానిక బస్టాండ్ లో బాణాసంచాలు పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు వైయస్సార్ విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు ధర్మం గెలిచిందంటూ నినాదాలు చేశారు వైకాపా యువ నాయకులు చౌడేపల్లి సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ ,యువ నేతలు హరీష్ రాయల్ ,పవన్ రాయల్ ,మంజునాథ్, శెట్టిపేట శంకరప్ప, చౌడేపల్లి ఉపసర్పంచ్ అల్తాఫ్, వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్యాయంపై న్యాయం ఆధిపత్యం : మిద్దింటి కిషోర్



**చౌడేపల్లి సెప్టెంబరు 29 రిపబ్లిక్ న్యూస్** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి అక్రమ లిక్కర్ కేసులో ఏసిబి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. జూలై 19 న మిథున్ రెడ్డినీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ నా అభిమాన నాయకుడు మిథున్ రెడ్డి గారు అన్యాయంపై న్యాయం ఆధిపత్యం వహింవారని అన్నారు.కడిగిన ముత్యంలా బయటకు వస్తారని మనకందరికీ తెలిసినా విషయమే. ఆయనను అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. ఇలాంటి అరెస్టులకు పెద్ది రెడ్డి గారి కుటుంబం ఎప్పుడూ భయపడదని, మరింత పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తారని, మాలాంటి అభిమానులకు ఆదర్శంగా ఉంటారని అన్నారు.

## శ్రీ రుక్మిణి సత్తిబాబు సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ఆలయ మాజీ చైర్మన్





**చౌడేపల్లి సెప్టెంబరు 29 రిపబ్లిక్ న్యూస్** దసరా ఉత్సవాల్లో భాగంగా రుక్మిణి సత్య మామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో బేబీ నాంచారమ్మ సన్నిధిలో అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈరోజు అమ్మవారి సేవలో ఉభయ దారులుగా మాది వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ మరియు శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ కుటుంబం కుల ఆధ్వర్యంలో ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మిద్దింటి శంకరనారాయణ మాట్లాడుతూ ఈరోజు మా కుటుంబ ఆధ్వర్యంలో ఉత్సవం జరగడం ఇదే కాకుండా కోరవ పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటరెడ్డి గారికి ఈరోజు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడం ఆనందాయకం. ఎల్లప్పుడూ శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు పెద్దిరెడ్డి గారి కుటుంబానికి ఉండాలని ఆ భగవంతున్ని కోరారు.

# కన్నుల పండుగగా దేవి దర్శనం ...










**అనంతపురం (సాంస్కృతికం), సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్)** నగరంలో ఎనిమిది రోజులుగా వైభవంగా జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు విభిన్న రూపాలతో ప్రత్యేక సోభతో విరాజిల్లారు. అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 8 వ రోజు శ్రీ సరస్వతి దేవి రూపంలో దర్శనమిస్తున్నారు. ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర్ నేతృత్వంలో పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఎనిమిదవ రోజు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య,కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) నగర కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులు వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పాలకవర్గ సభ్యులు, సిబ్బంది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని పేదవాని బ్యాంకుగా సామాన్యంగా బ్యాంకుగా తీర్చిదిద్దడంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ గారు ఎంతో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డేమని ,అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు గోల్డ్ బాషా, పి. కృష్ణకుమార్ ,చింతా భాస్కర్ ,రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ జీఎస్ టి సూపర్ సేవింగ్స్ ల పై అవగాహన పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్**




**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** ప్రతి ఒక్క వినియోగదారునికి జి ఎస్ టి 2.0 పై అవగాహన కలిగించేలా జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు. ప్రజలందరూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహనను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సోమవారం రెవెన్యూ భవన్ లో ఏపీఎంఐపీ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార అవగా హన స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ఓ.ఆనంద్ ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెల్ఫీ ఫోటో పాయింట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలోతగ్గిన జి ఎస్ టి అమలు తీరుపై పలు దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి, తగ్గిన జి.ఎస్.టి పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా కమర్షియల్ ట్యాక్స్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమలు, సూక్ష్మ సేద్యం ,వ్యవసాయం , క్రీడా వస్తు సామాగ్రి ఎలక్ట్రానిక్స్, స్టేషనరీ తదితర షాప్ లను ఆకస్మిక తనికి చేసి దుకాణ యజమానులతో మరియు వినియోగదారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా తీసుకొచ్చిన జి ఎస్ టి 2.0 అమలు పై అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలందరూ ఈ ధరల తగ్గుదలను గమనించి కొనుగోలు చేయాలన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన జీఎస్టీ ధరల తగ్గుదలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబంలో అవసరమైన మేరకు సరుకుల కొనుగోలు కు వీలైనంతగా జీఎస్టీ శాతం తగ్గింపుల ధరల ద్వారా లబ్ధి పొందవచ్చునన్నారు. ప్రస్తుతం సూక్ష్మ సేద్యం సాగు చేయు రైతులకు డ్రిప్, స్ప్రింకర్లు తదితర పరికరములపై జిఎస్టి 12 శాతం నుండి 5 శాతానికి తగ్గింపు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఎలక్ట్రికల్ పరికరాలపై ముఖ్యంగా టీవీలు, ఏసీలు, ఎయిర్ కండిష్నర్,వాషింగ్మెషిన్ లు వాటిమీద ఇప్పటివరకు 28 శాతం నుండి 18 శాతానికి తగ్గిందన్నారు. సుమారుగా ప్రతి ఒక్క వస్తువు పై మూడు వేల నుండి నాలుగు వేల రూపాయల వరకు ధరలు తగ్గుతున్నాయన్నారు. అదేవిదంగా నిత్యావసర వస్తువులు దొరకేటటువంటి సూపర్ మార్కెట్ కు కూడా వెళ్లి షాప్ యజమానులకు, వినియోగదారులందరికి అవగాహన కల్పించాలన్నారు. జి.ఎస్.టి సంస్కరణల అమలు గురించి మారుమూల వినియోగదారునికి సైతం అవగాహన కల్పించే విధంగా కమర్షియల్ టాక్స్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అ రైతులకు వ్యవసాయ రంగంలోని వారికి కూడా జిఎస్టి 12 శాతం నుండి 5 శాతానికి ధరల తగ్గింపు ఉందని తద్వారా రైతు జీవన ప్రమాణాలు మెరుగు పడే అవకాశం ఉందని అలాగే ఆదాయం రెట్టింపు అవుతుందని తెలిపారు. రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై జిఎస్టి సున్నా లేదా ఐదు శాతం ఇప్పుడు ప్రధానంగా రెండు పన్ను స్లాబ్ లు మాత్రమే ఉంటుందన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో 99 శాతం వస్తువులు మరియు సేవలు పన్ను రహితంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మరి ముఖ్యంగా సామాన్య ప్రజల నుండి వ్యవసాయ రంగానికి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రచార సామాగ్రిని ఆవిష్కరించిన కార్యక్రమంలో అసిస్టెంట్ సచిన్ సహార్, డిఆర్ఓ మలోలా, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి మంజుల, ఏపీఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**ఇప్పటి వరకు రూ.6.31 కోట్లు ఆరోగ్య సహాయం -మంత్రి సత్యకుమార్**

**కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం మంత్రి సత్యకుమార్ యాదవ్**







**శ్రీ సత్య సాయి ధర్మవరం, సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన 102 మంది లబ్దిదారులకు రూ.67 లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును గుర్తు చేస్తూ, పేదలు మరియు మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులు ప్రభుత్వ దృష్టికి వస్తున్నాయని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్), ఎల్ఓసిల ద్వారా రూ.5.63 కోట్లు లబ్ధిదారులకు అందించామని, ఇవాళ్టి పంపిణీ అయిన రూ.67 లక్షలతో కలిపి మొత్తం రూ.6.31 కోట్లు ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చు చేశామని వెల్లడించారు.ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, కూటమి ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రతి అడుగూ వేస్తోందని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలతో సంబంధం ఉన్న ఆరోగ్యరంగానికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు సమర్థవంతంగా, సానుకూల ఫలితాలను ఇచ్చే విధంగా వినియోగిస్తున్నామని, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడం తన కర్తవ్యం అని స్పష్టం చేశారు.

## దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి,




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ పట్టణంలోని శాస్త్రి నగర్ లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ సుదర్శన్ పాటిల్,%జుఖఎం% చైర్మన్ కృష్ణ గౌడ్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, రమేష్, లక్ష్మణ్ నాయక్, భక్తులు తదితరులు ఉన్నారు

## నావంద్గి సొసైటీ సర్వసభ్య సమావేశం

### పంట నష్టం పై ఏకగ్రీవ తీర్మానం

**బషీరాబాద్ సెప్టెంబర్ 29 ( ప్రజా రిపబ్లిక్)**




నావంద్గి సొసైటీ సర్వసభ్య సమావేశం సోమవారం చైర్మన్ వెంకట్ రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సొసైటీ కి సంబంధించిన 2025 సంవత్సరానికి చెందిన ఆర్థిక లావాదేవీలు ఖర్చులను,లోన్లు ఎల్ టి లోన్, డిపాజిట్,గోదాం నిర్మాణం యంత్రాల ఖర్చులకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. పంట నష్టం గురించి సొసైటీ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంటలు మొత్తం దెబ్బతినడంతో రైతులకు పంట నష్టం ఇవ్వాలని సొసైటీ చైర్మన్ డైరెక్టర్లు ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు, ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి హనుమంత్ రెడ్డి, గోపాల్ గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, సీఈవో వెంకటయ్య బ్యాంక్ సిబ్బంది బంధప్ప, ఫారుక్, వెంకటయ్య, నరేష్, తుకారం వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు

## యాలాల మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాల జోష్


### పాల్గొన్న మాజీ జడ్పీటీసీ లు సిద్రాల శ్రీనివాస్,సంధ్యారాణి




**యాలాల సెప్టెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)** యాలాల మండల కేంద్రంలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబురాలను మార్కండేయ దేవాలయంలో యాలాల మాజీ సర్పంచ్ సిద్రాల సులోచన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.గునుగు,టేకు పువ్వు,తంగేడు,బంతి రకరకాల పూలను సేకరించి మహిళలు,పిల్లలు,బతుకమ్మలను అందంగా పేర్చి,పూజలు చేశారు.ముందుగా దుర్గా మాత మండపం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనంతరం గ్రామంలో ఆయా వీధుల గుండా బతుకమ్మ పాటలతో ఊరేగింపు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు. కోలాటాలతో బతుకమ్మ పాటలతో మార్మోగింది. ఆనంతరం సమీపంలోని కాగ్నా నది లో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, రాపోల్ రాములు,కమ్మరి శేఖర్, నాగారం పాండు, గొల్ల శ్రీనివాస్,శ్యామ్ ప్రసాద్, అశోక్, అన్నారం రాజు, వెంకట్,అనీల్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంతానం ఇద్దరికి మించితే అనర్హులే

**బషీరాబాద్, సెప్టెంబర్ 29( ప్రజా రిపబ్లిక్)**



గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు ఎంపీటీసీ, జడ్పిటీసీ పదవులకు పోటీ చేసేందుకు కనీస అర్హతలు ఉన్నాయి. ఇందులో ముఖ్యమైనది సంతానం. పోటీ చేసే అభ్యర్థికి ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉంటే పోటీకి అనర్హులు. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీచేసేందుకు పల్లెల్లో చాలా మంది సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే పంచాయతీలు, వార్డు సభ్యులకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎవరు ఎక్కడ పోటీ చేయాలనే దానిపై స్పష్టత వచ్చింది. దీంతో ఒక్కసారైనా సర్పంచ్ కావాలనే కోరిక ఉన్న ఆశావహులు ఎక్కువయ్యారు. గ్రామాల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు ఇప్పటికే సాగిస్తున్నారు. యువకులు సైతం సర్పంచ్ పదవిపై ఆసక్తి చూపుతున్నారు. అయితే గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేసేందుకు కనీస అర్హతలు ఉన్నాయి. ఇందులో ముఖ్యమైన సంతానం. పోటీ చేసే అభ్యర్థికి ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉంటే పోటీకి అనర్హులు. జూన్ 1, 1995 తర్వాత మూడో సంతానం ఉండకూడదు. ఒక కాన్పులో ఇద్దరు లేదా ముగ్గురు పుడితే అర్హత ఉంటుంది. ఒక వ్యక్తికి ఇద్దరు పిల్లలు పుట్టాక మొదటి భార్య చనిపోతే, రెండో భార్యకు ఒకరు లేదా ఇద్దరు సంతానం కలిగితే భర్తకు పోటీ చేసే అర్హత ఉండదు. అయితే రెండో భార్యకు మాత్రం పోటీ చేసే అర్హత ఉంటుంది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30రిపబ్లిక్ న్యూస్**

నారాయణకి నియోజకవర్గంకల్హేర్ మండలం, కృష్ణాపూర్ గ్రామానికి చెందిన మర్ధొడ్డి వసంత, అనుషమ్మ, బిబిపేటకు చెందిన ఎర్ర మరియమ్, దేవనపల్లికి చెందిన పెంటపోయిన రుక్మిణి, నాగమణిలకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డ పెళ్లిళ్లకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం బోనస్ ఇవ్వాలి

### దసరా పండగకు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లించాలి

### కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అతిమేల మానిక్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి నియోజకవర్గంలో పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు "బోనస్ చట్టం" వర్తింపజేసి 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు మానిక్ డిమాండ్ చేశారు..ఈరోజు డిప్యూటీ లేబర్ కమిషనర్ (%ణజా%) రవీందర్ రెడ్డి గారికి సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల్లోపనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వాలని 1965 బోనస్ చట్టం ఉన్న అనేక పరిశ్రమల్లో చెల్లించడం లేదని కానీ అనేక పరిశ్రమల్లో బోనస్ కాంట్రాక్టు కార్మికులకు చెల్లించడం లేదని అన్నారు. చట్టం ప్రకారం కనీస బోనస్ 8.33 శాతం ఇవ్వాలని, దానిని 20 శాతం వరకు కార్మికులకు బోనస్ చెల్లించవచ్చని చట్టం చెపుతున్న కార్మికులకు ఇవ్వడం లేదని అన్నారు. జిల్లాలో భారీ మధ్యతర పరిశ్రమలు ఎపిప్టోరియా (అరబిందో), న్యూ ల్యాండ్, ఎంఎస్ఎన్, మైలాన్, గ్లాండ్ ఫార్మా, ఆల్ఫా, కేజేఎస్, రిజ్ ఇండియా, ఆజాది, ఎంటార్ ఇంజనీరింగ్, సెన్సా కోర్, బ్రిలియంట్ ఒప్తమాస్, అంతేయా ఫార్మా, ఎంఆర్ఎఫ్, హెట్రో డ్రగ్స్, లీ ఫార్మా, ఎస్ఎంఎస్, ఏషియన్ పెయింట్ , జెకె పెన్నార్, మొదలగు పరిశ్రమల్లో వందలాది కార్మికులు పనిచేస్తున్నారని కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. కనీస వేతనాలు ఇఎస్ఐ పిఎఫ్ ఓటి డబుల్ గ్రాట్యుటీ,ఈయల్స్ వంటి చట్టపరమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయడం లేదని అన్నారు.. 1965 బోనస్ చట్టం ప్రకారం కార్మికులకు అందరికీ 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు బోనస్ చెల్లించాలని, బోనస్ చెల్లించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. కార్మికులంతా ఐక్యంగా పోరాడి బోనస్ సాధించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజయ్య దత్తు అర్జున్ తదితరులు పాల్గొన్నారు

## తాండూరు మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఆడి పాడిన మహిళలు, కమిషనర్ , ఉద్యోగస్తులు**

**తాండూరు సెప్టెంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్)**






తాండూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు సోమవారం కార్యాలయంలో మున్సిపల్ లో పనిచేస్తున్న ఉద్యోగాలు, మహిళలు, మెప్మా , ఆర్పీ సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మను అందమైన పూలతో అలంకరించారు. మున్సిపల్ కమిషనర్ యాదగిరి బతుకమ్మ ను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు మహిళా ఉద్యోగులు బతుకమ్మను పూజించి దర్శించుకున్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ యాదగిరి,మహిళలు , మున్సిపల్ ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆటపాటలను పాడుతూ అడుగుల నృత్యాలు వేస్తూ ఆడి పాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అతి పెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగ మన సాంస్కృతికి సాంప్రదాయాలకు నిలువెత్తు అద్దమని కొనియాడారు. బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టత కలిగి ఉందని సాంప్రదాయంగా ఇలా జరుపుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ మైపాల్, మేనేజర్ నరేందర్ రెడ్డి, పారిశుద్ధ్య అధికారులు వెంకటయ్య ,ఉమేష్, మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, శృతి, అకౌంటెంట్లు మెప్మా అధికారి రాజేందర్ జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు నగార మోగిన వేలా జిల్లా పోలీసు అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

### వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్స్, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన స్టేట్ ఎన్నికల కమిషన్..

### ఎలెక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల అయిపోయే వరకు నియమావళికి లోబడి విధులు నిర్వహించాలి..

**సంగారెడ్డి జిల్లా స్టాఫర్, సెప్టెంబర్ 30రిపబ్లిక్ న్యూస్**





సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం,లో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వివిధ జిల్లా కలెక్టర్లు ఎస్పీలు తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో, ఎన్నికలు సజావుగా జరగడానికి కాలసిన అన్నిరకాల ముందస్తు ఏర్పాట్లను చేసుకోవాలని వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్స్, ఎస్పీలతో ఎస్టేట్ ఎన్నికల కమిషన్.. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ.. జిల్లా పోలీసు అధికారులకు పలు సూచనలు చేస్తూ.. ఎన్నికలు సజావుగా జరగడానికి కావలసిన అన్నిరకాల ముందస్తూ.. ఏర్పాట్లను చేసుకోవాలని, గత ఎన్నికలలో చెడు నడత కలిగిన వారిని సత్:ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. యస్.హెచ్.ఒ. లు తమ ఏరియాలో గల పోలింగ్ స్టేషన్స్ మరియు పోలింగ్ లోకేషన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ ను తప్పనిసరిగా సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన కనీస వసతుల గురించి, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులతో సమన్వయం చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలని అన్నారు.రాష్ట్ర సరిహద్దుల నుండి ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేదని, అంతర్ రాష్ట్రా, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్తలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించడం జరిగింది. సోషల్ మీడియా వేదికగా ఎన్నికలను ప్రభావితం చేసే, పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచేలా వ్యాకయ్యలు చేసిన, పోస్టులు పెట్టిన సంబంధిత వ్యక్తులపై, గ్రూప్ అడ్మిన్ లపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అధికారులు సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ లలో ఉండాలని, ఏ చిన్న సంఘటన జరిగిన త్వరితగతిన స్పందించాలని ఎస్పీ ఆదేశించారు.

## స్థిరమైన వృద్ధిని సాధిస్తున్న భారత్

### నారాయణ ఖేడ్ యువ నాయకులు యం. రాజ్ గౌడ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30రిపబ్లిక్ న్యూస్**




ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో ఆర్థిక రంగం లో భారత్ స్థిరమైన వృద్ధిని సాధిస్తుదని ఖేడ్ నియోజకవర్గ యువ నాయకులు యం. రాజ్ గౌడ్ తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, స్వచ్ భారత్, ముద్ర లోన్స్ వివిధ యువత ఆవిష్కరణ లు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా భారత్ ప్రభాలమైన ఆర్థిక శక్తి గా ఎదుగుతున్నాదాని వివరించారు. వ్యాపార, వాణిజ్య రంగాల, ప్రగతి, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు, సాంకేతిక ఆవిష్కరణలు, అంతర్జాతీయ మార్కెట్ లో భారతదేశనికి మంచి గుర్తింపును తెచ్చి పెడుతున్నాయని పేర్కొన్నారు, తెలంగాణ రాష్టం లో బీజేపీ పార్టీ విశ్రుతమైన కార్యకలాపాలతో ప్రజల ఆదరణ పెంచుకుంటున్నదాని అన్నారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పెద్ద ఎత్తున విజయ దంక మోగించాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

## సోషల్ మీడియాలో గ్రూప్ అడ్మిన్లకు నారాయణ ఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి హెచ్చరికలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ డీఎస్పీ ఆఫీస్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన డిఎస్పి
సోషల్ మీడియాలో వివాదస్పదమైన వ్యాఖ్యలు చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నారాయణ ఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి అన్నారు. ఎన్నికలకు సంబంధించి అసత్య ప్రచారాలు ఎవరు చెయ్యకూడదని అన్నారు. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు జాగ్రత్తగా ఉండి వివాదాస్పదమైన వ్యాఖ్యలు రాకుండా చూసుకోవాలన్నారు. ఏదో ఒక సమాచారాన్ని వాస్తవం తెలుసుకోకుండా ఇతర గ్రూపులకు షేర్ చేయకూడదని సూచించారు.

## నారాయణఖేడ్ నూతన ఎస్సైగా రాసుల శ్రీశైలం నియామకం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సోమవారం నారాయణఖేడ్ నూతన ఎస్సైగా రాసుల శ్రీశైలంను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.నారాయణ ఖేడ్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న విద్యాచరణ్ రెడ్డి పటాన్ చెరువు పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. అక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాసుల శ్రీశైలంనారాయణ ఖేడ్ కు బదిలీ అయ్యారు. రాసుల శ్రీశైలం ఇంతకుముందు నారాయణఖేడ్ ఎస్సైగా పనిచేసి పటాన్ చెరువుకు బదిలీపై వెళ్ళాడు. ఆయన త్వరలో నూతన బాధ్యతలు చేపట్టనున్నారు.

## మాసాన్ పల్లి లో సంబరంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలంలోని మాసాన్ పల్లి గ్రామం లో సోమవారం సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలు సంబరంగా జరిపారు. మహిళలు ఒక చోట తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను గ్రామ చావిడిల వద్ద ఉంచి ఆడిపాడుతూ ఆనందంగా గడిపారు. మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడిపాడారు. యువతులు, చిన్నారులు దాండియా ఆడారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.

# శేష వాహనంపై మహాగౌరి దుర్గగా శ్రీ కామేశ్వరి అమ్మవారు

**వర్షం కారణంగా అమ్మవారి గ్రామోత్సవం రద్దు -ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు**







**మహానంది ,సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):-** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. 8వ రోజు శేష వాహనంపై మహాగౌరి దుర్గగా శ్రీ కామేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అలంకారాలు నిర్వహించారు. శ్రీ కామేశ్వరి అమ్మవారు మూలమూర్తి సరస్వతి దేవిగా కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా వేదపండితులు,అర్చకులు తెల్లవారుజామున అభిషేకార్చన పూజలు,మహా మంగళహారతులు,ప్రత్యేక అలంకారం నిర్వహించారు. ప్రత్యేక యాగశాలలో వేదపండితులు,రుత్వికులు,అర్చకులు ప్రత్యేక పూజలు, హెూమాలు,కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ శేష వాహనంపై మహాగౌరి దుర్గగా అమ్మవారిని కొలువుదీర్చి



వేదపండితులు వేద మంత్రాలతో సహస్ర దీపాలంకరణ సేవ,అష్టవిధ మహా మంగళహారతులు వైభవంగా నిర్వహించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వర్షం కారణంగా అమ్మవారి గ్రామోత్సవమును ఆలయ అధికారులు రద్దు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, దేవస్థానం అధికారులు,సిబ్బంది,పూజా దాతలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

**మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని. -అధికారులు విధుల్లో అలసత్వం వహించరాదు**

**మహానంది, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేసేలా చర్యలు చేపట్టాలని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం తిమ్మాపురంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్య క్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మహానంది మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల భాగస్వామ్యంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. అధికారులు విధుల్లో సమయపాలన పాటించాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు,అధికారుల









సమన్వయం చేసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై సర్పంచులు, ఎంపిటిసిలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు లక్ష్మీనరసమ్మ, జడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, డిఆర్ఓ హైమావతి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకరరెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, మహానంది ఏఎస్ఐ మోలాలి , డాక్టర్ కరుణాకర్, హౌసింగ్ ఏ ఈ షఫీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ నివాసానికి విచ్చేసిన మహబూబ్ అసద్ మదని

**సాదరంగా స్వాగతం పలికిన మేయర్ మొహమ్మద్ వసీం -సన్మానించిన మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** నగరం లోని కొవ్వూరు నగర్ లో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం నివాసానికి జాతీయ జమాతే ఉలేమా ఏ హింద్ జాతీయ అధ్యక్షులు మహబూబ్ అసద్ మదని సోమవారం రాత్రి విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానం మేరకు నగరానికి విచ్చేసిన ఆయనను తన ఆతిథ్యాన్ని స్వీకరించేందుకు తన నివాసానికి రావాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఆయనను అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తో కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన ప్రత్యేక దువ్వ ఆచరించారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రత్యేకంగా దువా చేశారు. ఈ కార్యక్రమంలో



నగరానికి చెందిన ఓలేమాలతో పాటు జమాతే ఉలైమా హింద్ సభ్యులు రాష్ట్ర నాయకులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఏ కే ఎస్ ఫయాజ్,



అనంతపురం జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైయస్సార్సీపీ నేతలు శంషుద్దీన్, మహబూబ్ బాషా, మేరాజ్, టిడిపి సీనియర్ నేత తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తోపుదుర్తి భాస్కర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన తోపుదుర్తి భాస్కర్ రెడ్డి కుటుంబాన్ని సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పరామర్శించారు. జరిగిన సంఘటనను తోపుదుర్తి భాస్కర్ రెడ్డి బార్య జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తోపుదుర్తి కవితమ్మ ను అడిగారు. తాను విద్యార్థి ఉద్యమంలో ఉన్నప్పటి నుండి పరిచయస్తుడని సిపిఐ చేపట్టే రైతు ఉద్యమాలకు భాస్కర్ రెడ్డి సహకారం ఉండేదని ఈ సందర్భంగా



గుర్తు చేశారు. భాస్కర్ రెడ్డి గుండెపోటుతో మరణించడం భాధాకరంమన్నారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి జె. రాజారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, అనంతపురం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు, రామకృష్ణ, గోపాల్, కత్తినారాయణస్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుల్లాయిస్వామి నగర అధ్యక్షులు మంజునాథ్ తదితరులు ఉన్నారు.

# సరస్వతీ దేవి అలంకారంలో బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి సెప్టెంబర్ 29 రిపబ్లిక్ న్యూస్**



శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహెూత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారిని సరస్వతి దేవి అలంకారంలో తీర్చిదిద్దారు. ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో విశేష అభిషేకము సరస్వతి దేవి అలంకారం చేశారు. మూలా నక్షత్రం కావడంతో ప్రత్యేకించి సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అక్షరాభ్యాసం చేశారు. చౌడేపల్లి విజయవాణి సంస్థలు తిరుపతి వేణుగోపాల్ రెడ్డి ,సుగుణ ,మదనపల్లి బాలాజీ ఇండస్ట్రీస్ ,చౌడేపల్లి మిద్దింటి శంకరనారాయణ, రాజేశ్వరమ్మ, శిరీష ,రాధాకృష్ణ, గాజుల పద్మావతమ్మ ,జమున, నాగరాజా ,బెంగళూరు చక్రధర్, రాధిక ,చిత్తూరు అనిల్ కుమార్ ,అనూష, బెంగళూరు కార్తీ ,తోని పుంగనూరు రెడ్డి రాధిక ,నాగేళ్ల దినేష్, చిత్తూరు వెంకట నాయుడు ,సురేఖ, రాణి చిక్క ,మునిశెట్టి, కుటుంబ సభ్యులు సరస్వతి అలంకారమునకు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఉభయదారుల ఆధ్వర్యంలో యాగశాల నందు వివిధ హెూమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

# రైతులు పంటల నమోదును తప్పనిసరిగా చేయించాలి

**- అంతర్జాలంలో నమోదుపై శిక్షణ**



**చౌడేపల్లి సెప్టెంబర్ 29 రిపబ్లిక్ న్యూస్** రైతుల చే పంటల నమోదు కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేయించాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ అన్నారు ఈ మేరకు ఆన్లైన్లో పంటల నమోదు కార్యక్రమాన్ని ఎలా చేయించాలి అన్న అంశంపై స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విఆర్వోలు వ్యవసాయ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు రైతులు తాము వేసిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాప్ నందు నమోదు చేసుకోవాలన్నారు ప్రభుత్వం అందించు పథకాలు పొందడానికి పంట నమోదు పంట నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు పంటల బీమా పొందడానికి, ప్రకృతి వైపరీత్యాల వల్ల వరదల కారణంగా పంట నష్టపోతే రైతుకు బీమా క్లైమ్ వస్తుందన్నారు. పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం ఇస్తున్న ఇన్పుట్ సబ్సిడీ పొందడానికి కూడా పంటల నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు కాబట్టి రైతులు తాము వేసిన పంటలను తప్పనిసరిగా రైతు సేవ కేంద్రం నందు సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది వీఆర్వోలు, డిప్యూటీ తాసిల్దార్ రామ్మూర్తి పాల్గొన్నారు.

# మహానందిలో రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర ఆజాద్ పూజలు

**- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన మహానంది ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి**

**మహానంది, సెప్టెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ మల్టీజోన్-2 తిరుపతి రీజనల్ జాయింట్ కమిషనర్ ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్, కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రి మహానందిలో పూజలు నిర్వహించారు. శ్రీ మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చిన వారికి ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికారు. ఈ



సందర్భంగా ఆర్ జే సీ చంద్రశేఖర ఆజాద్ దంపతులు శ్రీ కామేశ్వరి దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం స్థానిక శత చండీ యాగశాలలో స్వామి, అమ్మవారి మెమొంటోతో పాటు స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేయించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు..

**సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి..**

**- ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి**



**మహానంది, సెప్టెంబర్ 29,(రిపబ్లిక్ న్యూస్):** మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం మహానంది మండలం బోయలకుంట్ల మెట్టలోని గాజులపల్లె- నంద్యాల జాతీయ రహదారిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్వపత్రాలు, హెల్మెట్, లైసెన్స్ లేని పలువురికి జరిమానాలు విధించారు. ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు, జైలు శిక్ష పడుతుందన్నారు. వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని,ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, లేని యెడల జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.